తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గర్గం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
05 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 115
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## సకాలంలో ధ్రువపత్రాలను పరిశీలించాలి

- నేటితో డీఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన పూర్తిచేయండి
- జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ ఆదేశం
- 9,090 మంది సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి

హైదరాబాద్,

తెలంగాణ డీఎస్సీ జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ (జీఆర్ఎల్) సెప్టెంబర్ 30న విడుదలైన సంగతి తెలిసిందే. ఫలితాలు విడుదలైన మరుసటి రోజు నుంచే అంటే అక్టోబర్ 1వ తేదీ నుంచే సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. 1:3 నిష్పత్తిలో ఎంపిక చేసిన అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు హాజరవ్వాలంటూ అభ్యర్థుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు, ఈమెయిల్‌లకు విద్యాశాఖ అధికారులు ఇప్పటికే సమాచారాలు

-మిగతా 2 లో



## రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు

- రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు
- రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు
- తొర్రూరు రైతు ధర్నాలో పాల్గొన్న హరీశ్ రావు

మహబూబాబాద్

పది నెలల ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు.. ఆయన మొనగాడు కాదు మోసగాడు అని తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట

-మిగతా 2 లో




## కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్



- అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మానానికి అనుమతి
- క్రీడాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- అంతర్జాతీయ స్థాయిలో కొత్తగా క్రీడా విధానం
- క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్ల ఏర్పాటు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష

హైదరాబాద్,

మూసీ ప్రక్షాళన ప్రతిష్టాకంగా చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం, కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మానానికి అనుమతి ఇస్తూ జీవో జారీ చేసింది. మరోవైపు స్పోర్ట్స్ పాలసీపై కూడా మరింత ఫోకస్ పెంచారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి ఐదు అండర్ పాస్ ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్క్

-మిగతా 2 లో



## ధరణి పోర్టల్ రద్దు.. త్వరలో కొత్త చట్టం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,

ధరణి పోర్టల్ ను రద్దు చేసి త్వరలో ఆర్ఓఆర్ చట్టం తీసుకు వస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.ఈ నెలాఖరులోగా అమల్లోకి తెస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించాం.. ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటాం.. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్స్ ను గాలికి వదిలేసింది..

-మిగతా 2 లో

## 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు



- రుణమాఫీ కాలేదని వ్యవసాయ మంత్రే చెప్పారు
- సీఎం బండారం మరోసారి బట్టబయలైంది
- 100% రుణమాఫీ పూర్తి చేశామన్నది డొల్లమాటలే
- రాబందు ప్రభుత్వంతో రైతులకు ప్రయోజనం లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంతో సీఎం బండారం మరోసారి బట్టబయలైందని కేటీఆర్ అన్నారు. 100% రుణమాఫీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి డొల్లమాటలే అని మరోసారి తేలిపోయిందన్నారు. 2 లక్షల

-మిగతా 2 లో

## తెలంగాణ రాష్ట్రంలో రెండ్రోజులు వానలు

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ..!!

హైదరాబాద్,

రాష్ట్రంలో రెండ్రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ను జారీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్

-మిగతా 2 లో





## లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను వెలికి తీయాలి

- స్వతంత్ర దర్యాప్తు టీం ను ఏర్పాటు చేయండి
- ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ అవసరం
- తిరుమల లడ్డూపై సుప్రీం కీలక నిర్ణయం
- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం చంద్రబాబు

అమరావతి,

తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో సుప్రీంకోర్టు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేయడమే కాకుండా కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా

-మిగతా 2 లో



## చత్తీస్‌గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్ ..

- 36 మంది మావోయిస్టుల హతం
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

ఛత్తీస్‌గఢ్, ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు 36 మంది నక్సలైట్లను హతమార్చాయి. శుక్రవారం దంతెవాడ-నారాయణపూర్ జిల్లా సరిహద్దులో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. సెర్చ్ ఆపరేషన్‌లో ఏకే-47, ఎస్ఎల్ఆర్‌తో పాటు ఇతర ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.అబుజ్మద్‌లో 2 గంటల పాటు అడపాదడపా కాల్పులు జరిగాయి. దీని తర్వాత, కాల్పులు ఆగిపోవడంతో, సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సమయంలో మృతదేహాలు మరియు ఆటోమేటిక్

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

### కేబీఆర్ పార్క్ చుట్టూ

# రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్

(మొదటి తరువాయి)

చుట్టూ రేడియల్ రోడ్ల విస్తరణకు లైన్ క్లియర్ అయింది. పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. కెబిఆర్ పార్క్ ఎంట్రన్స్ నుండి.. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, రోడ్ 45, ఫిలింనగర్, అగ్రసేన్ మహరాజ్ విగ్రహం, బసవతారకం లవైపు అండర్ పాస్ పై ఓవర్ల నిర్మాణం చేపడుతారు. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్ల అభివృద్ధి చేపట్టనున్నారు. తొలి దశలో 421 కోట్లతో ప్యాకేజీ-1లో జూబ్లిహిల్స్ చెక్ పోస్ట్..కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ దగ్గర జంక్షన్లను అభివృద్ధి చేస్తారు.యూసఫ్‌గూడ వైపు నుంచి రోడ్డు నెం.45 జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్లను నిర్మిస్తారు. కేబీఆర్ ఎంట్రెన్స్ ముగ్ధ జంక్షన్ జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వరకు 2 లేన్ల అండర్‌పాస్ నిర్మిస్తారు. పంజాగుట్ట వైపు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మూడు లేన్ల ఫ్లైఓవర్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట వైపు మూడు లేన్ల అండర్ పాస్ ఏర్పాటు చేస్తారు.405కోట్లతో ప్యాకేజీ-2లో.. రోడ్ నెం.45 జంక్షన్‌ను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో రోడ్ నెంబర్ 45, ఫిల్మ్ నగర్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నెంబర్-45 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ ఫిలింనగర్ జంక్షన్ 1, అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్ నెం.45 జంక్షన్ వరకు 2 లైన్ల అండర్‌పాస్ అభివృద్ధి చేస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు మహారాజా అగ్రసేన్ జంక్షన్ 1. క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ నుంచి ఫిలింనగర్ జంక్షన్ వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి రోడ్ నెంబర్-12 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ 1. కేబీఆర్ పార్కు నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల అండర్ పాస్ అభివృద్ధి చేస్తారు. అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్డు నెంబర్-10 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చేశాయి. ఇక పనుల వేగవంతమే తరువాయి. అండర్ పాస్ పై ఓవర్లు ,రేడియల్ రోడ్లతో కేబీఆర్ ఏరియా రూపురేఖలు ఇక మరో లెవల్‌గా మారనున్నాయి. మరోవైపు నగరాభివృద్ధి సహా అటు క్రీడాభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రీడా వేదికగా తయారు చేయడం సహా క్రీడాకారులకు మరింత ప్రొత్సాహం అందించాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ పాలసీపై దృష్టిసారించారు సీఎం. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ వర్సిటీ , యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. దక్షిణ కొరియా కోచ్‌లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. చెప్పడమే కాదు స్పోర్ట్స్ పాలసీపై ఫుల్‌గా ఫోకస్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దటంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త క్రీడా విధానం తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు. కొత్త స్పోర్ట్ పాలసీ ముసాయిదాపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు , ఏపీ జితేందర్ రెడ్డి , తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి , ఉన్నతాధికారులతో సమావేశమై సమీక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను ప్రధానంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ గా తీర్చిదిద్దాలని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ తరహాలో నిర్వహించాలని సూచించారు. ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించాలి. యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండాలన్నారు. ఈ యూనివర్సిటీలో క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్‌లో చేర్చాలని అన్నారు. దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని ధికారులకు సూచించారు.

# 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు

(మొదటి తరువాయి)

రుణమాఫీ పూర్తి చేశామన్న సన్నాసి మాటలు మోసం తప్ప మరొకటి కాదా అని ప్రశ్నించారు. రాబందు ప్రభుత్వం ఉంటే రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని, రేవంత్ అసమర్థత ధాన్యం దాతలకు కోలుకోలేని శాపమని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఒకవైపు డిసెంబర్ 9న ఏకకాలంలో చేస్తామని మాయమాటలు చెప్పి.. మరోవైపు 10 నెలల తర్వాత కూడా 20 లక్షల మందిని మోసం చేశారని మండిపడ్డారు. 2 లక్షల రుణమాఫీ పూర్తయిపోయిందన్న సన్నాసి మాటలు నయవంచన కాక మరేంటి ?? అని ప్రశ్నించారు. అధికారిక లెక్కల ప్రకారమే.. 20 లక్షల అన్నదాతలకు అన్యాయం జరిగితే అనధికారికంగా రుణమాఫీ కాని రైతులందరో ?? అని ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చేస్తామన్న రుణమాఫీ ఇప్పటికీ పూర్తి చేయలేదు.. ఇవ్వాల్సిన రైతుబంధు సీజన్ ముగిసినా ఇయ్యలేదన్నారు. రాబందుల ప్రభుత్వం ఉండి రైతులకు ఏం లాభం రేవంత్ చేతకానితనం.. అన్నదాతలకు కోలుకోని శాపం అని ట్విటర్ వేదికగా సీఎం పై మండిపడ్డారు.

# ధరణి పోర్టల్ రద్దు.. త్వరలో కొత్త చట్టం

(మొదటి తరువాయి)

పూర్తైన ఇండ్లను దసరా లోపు పేద ప్రజలకు అందజేస్తామని ఆయన వెల్లడించారు. ఇక, వెంటనే మరమ్మత్తులు మౌలిక వసతులు కల్పిస్తాం.. ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4 వేల ఇండ్లు మంజూరు.. ప్రతిపక్షాల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈనెల 7వ తేదీత ప్రజా ప్రభుత్వం ఏర్పాడి 10 నెలలు పూర్తి అవుతుంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 10 నెలల్లో ప్రజలు కోరుకున్న వాటిని సాధించలేక పోయాం.. రాబోయే రోజుల్లో తెల్ల రేషన్ కార్డు సహా అన్ని పథకాలకు స్మార్ట్ కార్డుతో అనుసంధానం చేస్తాం.. ఈ దసరా లోపు స్మార్ట్ కార్డులు ఇస్తాం.. అర్హతలను బట్టి స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం.. రాబోయే నాలుగేళ్లలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన ప్రతి పేదలకు ఇళ్లు ఇస్తామన్నారు. జనవరి నుంచి ఆసరా పెన్షన్లు, సన్న బియ్యం పంపిణీ చేస్తాం.. రుణ మాఫీ కానీ రైతులకు 13 వేల కోట్ల రూపాయలతో త్వరలో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. ప్రతిపక్షాలు సొల్లు మాటలు మాట్లాడుతున్నారు.. 10 ఏళ్లలో బీఆర్ఎస్ రైతులకు ఇచ్చింది 15 వేల కోట్లు మాత్రమే.. ప్రతిపక్ష పార్టీలు పోరం బోకు మాటలు మాట్లాడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు.

# చత్తీస్‌గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్ ..

(మొదటి తరువాయి)

ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఒక రోజు ముందుగానే, నారాయణపూర్ మరియు దంతెవాడ జిల్లాల నుండి సైనికులను నక్సల్ ఆపరేషన్‌కు పంపారు. కాగా, మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైన కాల్పులు సాయంత్రం వరకు కొనసాగిన్నట్టు తెలుస్తోంది. కేంద్ర బలగాలు, చత్తీస్‌గఢ్ పోలీసులతో కూడిన సంయుక్త కార్యాచరణ బృందం ఈ కాల్పుల్లో పాల్గొంది. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో మావోయిస్టులపై సైనికుల యాంటీ నక్సల్ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం(అక్టోబర్ 4) నారాయణపూర్, బీజాపూర్ పోలీసులు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో భారీ విజయం సాధించారు. ఈ భారీ ఎన్‌కౌంటర్‌లో మంది మావోయిస్టలను సైనికులు హతమార్చారు. ఘటనా స్థలం నుంచి సైనికులు AK-47,వంటి ఆటోమేటిక్ ఆయుధాలను, పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో సైనికులెవరూ మరణించినట్లు సమాచారం లేదు. పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో, స్థానిక పోలీసు బలగాలు, డిఆర్‌జి, పారామిలటరీ బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి నక్సలైట్ల స్థావరంపై దాడి చేసి 30 మంది నక్సలైట్లను హతమార్చినట్లు చెబుతున్నారు. మరణించిన మావోయిస్టుల మృతదేహాలతో శనివారం నారాయణపూర్ ప్రధాన కార్యాలయానికి భద్రతా దళాలు చేరుకుంటారని, అక్కడ గత 8 నెలల్లో 165 మంది నక్సలైట్లు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారని స్థానిక పోలీసులు చెప్పారు. నారాయణపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులో నక్సలైట్లు ఉన్నారని సమాచారం అందడంతో భద్రతా బలగాలను నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ కోసం పంపినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో రెండ్రోజులు వానలు

, (మొదటి తరువాయి)

నిర్మల్, నిజామాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ను జారీ చేసింది. శనివారం నిజామాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ను జారీ చేసింది. హైదరాబాద్లో రెండ్రోజుల పాటు మబ్బు పట్టి ఉంటుందని, మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. పొద్దున ఎండ.. సాయంత్రం వానరాష్ట్రంలో పొద్దునంతా ఎండ కొట్టగా.. సాయం త్రం కాగానే ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ సిటీ సహా పలు జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గురువారం నల్గొండ, నాగర్కర్నూల్ జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, మెదక్, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షం పడింది. అత్యధికంగా నాగర్కర్నూల్ జిల్లా వెల్తూరులో 8.4 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో 7 సెంటీ మీటర్లు, ఎర్రారంలో 6.7, కోదండాపురంలో 6.3, నిర్మల్ జిల్లా అబ్దుల్లాపూర్లో 6.1, నల్గొండ జిల్లా చలకుర్తిలో 5 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ సిటీలో పలు చోట్ల మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. అంబర్పేటలో 2.3 సెంటీమీటర్లు, కంచన్బాగ్లో 2.1, ఆస్మాన్ఘర్లో 1.9, చంపాపేట్లో 1.9, హిమాయత్నగర్లో 1.7, ఎల్బీనగర్లో 1.4 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం రికార్డయ్యింది. కాగా, ఉదయం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో 40.9 డిగ్రీలు, సూర్యాపేట జిల్లాలో 40.6, కామారెడ్డి 40.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# సకాలంలో ధ్రువపత్రాలను పరిశీలించాలి

(మొదటి తరువాయి)

పంపించారు. ఇక ఈ ప్రక్రియను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్టోబరు 5వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో అక్టోబరు 3న ఆయన ఈ మేరకు కలెక్టర్లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. మొత్తం 11,062 మంది ఎంపికైన అభ్యర్థులకు అక్టోబరు 9న ఎల్‌బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించేందుకు వీలుగా జిల్లాల్లో వేగంగా ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. అందుకు తగిన విధంగా సకాలంలో ధ్రువపత్రాలను పరిశీలించాలని సూచించారు. ఇప్పటికే 9,090 మందికి సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిందని విద్యాశాఖ అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు.ముఖ్యమంత్రితో నిర్వహించిన ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంతోపాటు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా ధ్రువపత్రాల పరిశీలన నేటితో ముగియనుంది. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్నీ జిల్లాల్లోని ఆయా కేంద్రాల్లో ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియకు అభ్యర్థులు హాజరుకావల్సి ఉంటుంది. మార్కులు, రోస్టర్ పాయింట్ల ఆధారంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ ప్రక్రియ రేపటితో ముగుస్తుంది. ఇప్పటికే ఈ జాబితాలు అధికారిక వెబ్‌సైట్‌తోపాటు, డీఈఓ వెబ్‌సైట్లలోనూ అందుబాటులోకి తీసుకొచ్చారు. అభ్యర్థులు డీఈఓలు గుర్తించిన కేంద్రాల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల ఫొటో కాపీలతో హాజరుకావల్సి ఉంటుంది. అంతా సక్రమంగా జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు ఈ నెల 9వ తేదీన నియామక పత్రాలు అందజేసే అవకాశం ఉంది.

# రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది. కొమరెల్లి మల్లన్న, యాదాద్రి, భద్రాద్రి, సమ్మక్క %-% సారలమ్మ మీద ఒట్టు పెట్టి మొనగాడు లెక్క మాట్లాడిండు. కానీ ఇప్పుడు ఆయన మోసగాడు అని తేలిపోయింది. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి అన్ని చేస్తా అన్నాడు. ఇప్పుడు సప్పుడు లేదు. మొత్తం రుణమాఫీ అయ్యింది రాజీనామా చేయ్ హరీష్ రావు అని సవాల్ విసిరిండు. మరి రుణమాఫీ అయితే ఇంత మంది రైతులు ధర్నాకు ఎందుకు వచ్చారు..? పాలకుర్తి మండలంలోనే 4314 మందికి రుణమాఫీ కాలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. రాష్ట్రంలో 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు. మిగతా వారికి కాలేదు అన్నడు. చెప్పిన 22 లక్షల మందిలో కూడా కొందరికి పూర్తిగా రుణమాఫీ కాలేదు. రకరకాల కారణాలతో రుణమాఫీ ఆపే ప్రయత్నం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. 31 సాకులు పెట్టి రుణమాఫీ ఎగబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. రేవంత్ మోసగాడు అని రైతులు, ప్రజలు అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అబద్దాల పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ఆగష్టు 15వ తేదీలోగా రుణమాఫీ చేస్తామని అన్ని దేవుళ్లపై ఒట్టుపెట్టి మోసగాడిగా మారారని హరీష్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి మొనగాడు కాదు మోసగాడు అని విమర్శించారు. 31 కుంటి సాకులు చెప్పి రేవంత్ రుణమాఫీ ఎగ్గొడుతున్నారని అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలిస్తే ఊరుకోమని హరీష్‌రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దసరాలోపు రైతుబంధు డబ్బులు ఇవ్వాలని హరీష్‌రావు కోరారు.హామీలు అమలు చేసే వరకూ రేవంత్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఒక్క బస్సు తప్ప రేవంత్ పాలన అంతా తుస్సేనని హరీష్‌రావు విమర్శించారు. రైతులు చనిపోయినా రేవంత్‌కు కనికరం లేదా అని ప్రశ్నించారు. ప్రజల నుంచి నిరసన వచ్చినప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులను రైతులు నిలదీయాలని అన్నారు

# లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను వెలికి తీయాలి

(మొదటి తరువాయి)

దాదాపు రెండు గంటల పాటు విచారణ జరిగింది. అనంతరం సుప్రీంకోర్టు లడ్డు విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ వ్యవహారంలో నిజానిజాలు తేల్చేందుకుగాను... స్వతంత్ర దర్యాప్తు టీం ను ఏర్పాటు చేయాలని.. స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ ను ఏర్పాటుచేసి... తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను.. వెలికి తీయాలని స్పష్టం చేసింది. ఐదుగురు సభ్యులలో... ఇద్దరు సిబిఐ ఆఫీసర్లు ఉండాలని పేర్కొంది. అలాగే సిట్ నుంచి అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇద్దరు అధికారాలు ఉండాలని తెలిపింది. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నుంచి కూడా ఒక నిపుణులు కచ్చితంగా ఉండాలని పేర్కొంది. మొత్తం ఐదుగురు సభ్యులతో ఈ సిట్ ఏర్పాటు కావాలని.. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇక ఈ విచారణ సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో.. మాత్రమే జరగాలని తెలిపింది. ఈ సిట్ విషయంలో ఎవరు జోక్యం చేసుకోకూడదు అని... స్పష్టమైన వ్యాఖ్యలు చేసింది. ఈ తిరుమల శ్రీవారి వ్యవహారం పొలిటికల్ డ్రామాగా మారాలని... తమ కోరుకోవడం లేదని సుప్రీంకోర్టు వెల్లడించడం గమనార్హం.రాజకీయంగా తిరుమలతిరుపతి లడ్డు విషయంలో వాఖ్యలు చేయొద్దు కూడా వెల్లడించింది సుప్రీం కోర్టు. ఇకతిరుమల శ్రీవారి లడ్డూ వివాద పిటీషన్ పై సుప్రీం కోర్టులో... టిటిడి తరఫున సిద్ధార్థ లూద్రా, ఏపి ప్రభుత్వం తరఫున ముకుల్ రోత్గి వాదనలు వినిపించారు. టిటిడి మాజీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి తరఫున కపిల్ సిబల్ వాదనలు వినిపించడం జరిగింది. సుబ్రహ్మణ్యస్వామి స్వయంగా తానే వాదనలు వినిపించారు. అయితే.. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై వైసీపీ సంబరపడిపోతుంది. కాగా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు.సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) ఏర్పాటు నిర్ణయాన్ని ఆయన అభినందించారు. ఈ మేరకు, చంద్రబాబు "ఎక్స్" (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై దర్యాప్తుకు సీబీఐ, ఏపీ పోలీసులు, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ అధికారులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను స్వాగతిస్తున్నాను. సత్యమేవ జయతే. ఓం నమో వేంకటేశాయ" అని ట్వీట్ చేశారు. ఈ తీర్పు సత్యం , న్యాయాన్ని సమర్థించడంలో కీలకమైన అడుగు అని, అన్ని సంబంధిత పక్షాల సమర్థనంతో దర్యాప్తు జరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మార్పియాస్,యం యస్ పీ అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం

-ఈనెల 9న జిల్లా కేంద్రంలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన విజయవంతం చేయండి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే మాదిగలను మోసం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ నిలుపుదల చేయాలని శుక్రవారం రోజు స్థానిక రహదారి బంగ్లాలో ఎమ్మార్పీఎస్, యం యస్ పీ అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యం యస్ పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ముప్పై ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత భారత సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పును ఆగష్టు1న వెలువరించడం జరిగింది. తీర్పును ఇచ్చిన మరుక్షణమే నిండు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ కి మరియు రాబోయే నోటిఫికేషన్ లో కూడా వర్గీకరణకి అనుగుణంగా ఉంటుందని, అలాగే గ్రూపు 1 & 2 మరియు మెడిసిన్ సీట్ల కేటాయింపు, విశ్వ విద్యాలయాల్లో సీట్ల కేటాయింపు, ప్రయివేటు రంగంలో కూడా వర్గీకరణకి అనుగుణంగా చేస్తామని హామి ఇచ్చి ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో 11,062 ఉపాధ్యాయ నియామకాల్లో వర్గీకరణ అనుగుణంగా న్యాయమైన వాటా 1200ల ఉద్యోగాలు మాదిగలు మరియు ఉపకులాలకి రావాల్సి ఉండగా కేవలం 200 మందికే ఉద్యోగాలు రావడం మరియు ఈ నెల 9న నియామక పత్రాలు ఇవ్వడం మాదిగలకు మరియు ఉపకులాలకి తీరని అన్యాయం చేసినట్టేనని అన్నారు. తక్షణమే నియామకాలు ఆపాలని, మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగల మరియు ఉపకూలాల ఆవేదనను తెలియజేసేందుకు ఎమ్మార్పియాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 9న జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల నుండి జరిగే నిరసన ర్యాలీలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాలతో పాటు డీఎస్సీలో వెనకబడ్డ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని మరియు ఈనెల 15వ తారీకున హైదరాబాద్ నగర కేంద్రంలో జరిగే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ఎస్సీల వర్గీకరణ లేకుండానే నియామకాలను నోటిఫికేషన్లు నిలిపివేయాలని లేకుంటే ఈ నెల 15 తర్వాత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిరంతర కార్యచరణ రూపంలో తెలంగాణ ప్రభుత్వాన్ని మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండబెట్టడానికి కార్యాచరణ



రూపొందించుకొని తెలంగాణ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యం యస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి బోయ లింగ స్వామి, బండారు శివ శంకర్ మాదిగ , నారికడప నర్సింగ్ రావ్ మాదిగ,నల్ల స్వామి మాదిగ, మద్దూరి నర్సింగ్ రావ్ మాదిగ, మొగిలిపాక సత్తయ్య మాదిగ, మోత్కూపల్లి నవీన్ మాదిగ, కోయ సమ్మయ్య మాదిగ,కోళ్ల జహంగీర్ మాదిగ,గాయపాక పృథ్వీ మాదిగ, వాసాలమర్రి రవి మాదిగ,కొండగడప నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ కట్టాలని ధర్నా




**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణంలో ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో పి ఎం ఎస్ బి వై ఇన్సూరెన్స్ కట్టాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక హెూదా కార్యదర్శి అమరలింగేశ్వరరావుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం అక్కడి కార్మికులను ఉద్దేశించి ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో పనిచేసే కార్మికులందరికీ మార్కెట్ ఆదాయం నుండి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఇన్సురెన్సును కట్టాలని ఆయన అన్నారు. కార్మికులు నిత్యం ఎన్నో ప్రమాదాల మధ్య పనిచేస్తున్నారని వారి జీవిత రక్షణ కొరకు ఇట్టి ఇన్సూరెన్స్ ను కట్టాలని కోరారు. దీనిని అమలు చేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన పోరాటాలు చేపడతామని తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్ కు కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్న కార్మికులకు ఓనగూరింది ఏమీ లేదని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల జీవన భద్రతకు అట్టి ఇన్సూరెన్సు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసిటియు నాయకులు ధారావత్ రమేష్,హమాలీలలు వేల్పుల వెంకన్న,నేరడ వీరస్వామి,గుగులోతు రాజు,కర్ణాకర్,కనకన్న,లచ్చన్న ధారావత్ వీరన్న,పి.వెంకన్న అఋ తదితరులు పాల్గొన్నారు.

## ఖప్రాయపల్లి గ్రామంలో పనుల గుర్తింపు కార్యక్రమం

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని పలు గ్రామాల్లో 2025-2026 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపు కార్యక్రమం చేపట్టినారు. శుక్రవారం రోజు తిమ్మాపురం, లింగరాజుపల్లి, ఖప్రాయపల్లి, తదితర గ్రామాల్లో పర్యటించి పనుల గుర్తింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో రైతులకు అవగాహన కలిపిస్తూ ఎస్సీ ఎస్టీ మరియు సన్న చిన్నకారు రైతుల భూములలో ఉపాధి హామీ పథకంలో చేపట్టబోయే పనులను గుర్తిస్తున్నారు. తిమ్మాపురం, లింగరాజుపల్లి గ్రామాల్లో భూమి అభివృద్ధి పనులను ఖప్రాయపల్లి గ్రామంలో భూమి అభివృద్ధి పనులతో పాటు చేపల చెరువు పనులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బి రమేష్, ఈసీ ఎస్ శ్రీనివాస్, టీఏలు డి శ్రీశైలం, ఏ మల్లేశం, జె యాదిరెడ్డి, డి నిర్మల ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏఫ్ఏలు, రైతులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కవచం

-సేఫ్టీ మోకుల శిక్షణ అవగాహన శిబిరం



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**



మండలం కేంద్రం లోని తిమ్మంపేట లో ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరంలో చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ఉప్పుగల్లు, తిమ్మంపేట, తిమ్మాపూరు, షాపల్లి, కునురు , ఓబులాపూరు , సూరారం, ఇమ్మత్ నగర్, రఘునాథ్ పల్లి, తమ్మడపల్లి జి , తమ్మడపల్లి ఐ గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జనగామ జిల్లా కో - ఆర్డినేటర్ వెంకట మల్లయ్య తిమ్మంపేటలో 172 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ట్రైనర్స్ గా గూడ రవీందర్, వడ్లకొండ వెంకటేష్, మొలుగూరి సంతోష్ కుమార్, పోతుల అంజయ్య, బాల్నే కార్తీక్. ఇందులో మండల అధ్యక్షులు గడ్డం రాజు , స్థానిక గౌడ సంఘం అధ్యక్షులు మల్లం రాజమౌళి గౌడ్ జిల్లా నాయకులు యాదగిరి గౌడ్, మూల యాకయ్య గౌడ్, సతీష్ గౌడ్, దర్గయ్య గౌడ్, మెరుగు మహేందర్ గౌడ్, గడ్డం రాజు గడ్, సుభాష్ గౌడ్ ,సురేష్ గౌడ్ ,మేడిపల్లి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## దుర్గమ్మ తల్లి ఆశీర్వాదంతో ఆలేరు నియోజకవర్గం సస్యశామలం కావాలి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి ఫ్రేండ్స్ రాజీవ్ యూత్,అలాగే శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపాల్లో గురువారం రోజు సాయంత్రం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి సతీమణి అనిత.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పరామర్శ



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
భూక్యా రామ్ తండా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ తారసింగ్ తల్లి వాంకుడోతు జమ్లి మరణించిగా వారి భౌతిక కాయానికి మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్,భూక్యా రామ్ తండా టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోతూ వల్య,స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన నాగబోయిన అక్షయ యాదవ్

-హర్షం వ్యక్తం చేస్తూ,అక్షయ ను అభినందించిన మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం స్టేషన్ కు చెందిన నాగబోయిన అక్షయ యాదవ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వాహకులు తెలియబరిచారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రం ఎన్ టి ఆర్ స్టేడియం లో మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు సెప్టెంబర్ 14 వ తేదీన అండర్ 12,14,16,18,20 బాల బాలికల,సబ్ జూనియర్, జూనియర్ విభాగాలలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా నాగబోయిన అక్షయ 14 సంవత్సరాల విభాగం లో బ్యాక్ త్రో,హై జంప్,60మీటర్స్ రన్నింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినందుకు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. కాగా అక్షయ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహర్షి విద్యాలయ సిబిఎస్ఇ పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. ఉత్తమ ప్రదర్శన కనబర్చినందుకు గాను మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. వీరితో పాటు ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ లు జ్యోతి,షేక్ లాల్, శ్రీను మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావడం తో అక్షయ తల్లిదండ్రులు రజిత శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేస్తూ,పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియబర్చారు.

## అంగన్వాడీలో చిన్నారులకు అన్నప్రాసన

**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**



జఫర్గడ్ మండలం హిమ్మత్ నగర్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ 1లో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత మాట్లాడుతూ ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు కొనసాగించాలిని,ఏడవ నెల నుండి అనుబంధం ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ టి అనిత,అంగన్వాడి టీచర్లు సిహెచ్ విజయలక్ష్మి, రాజమణి, ఆయా సాయమ్మ, గర్భిణీలు,బాలింతలు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించిన మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతి ఆయోధ్య రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ పాల సంఘం చైర్మన్ బండారు నర్సింహులు ఇటివల మరణించినారు. వారి కుటుంబానికి తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు బొరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట సురేష్, బండారి యాదగిరి, తలారి అశోక్ , గడ్డమీది యాదగిరి, బండారి శ్రీను, మడిగే వెంకటస్వామి, అకుల సతీష్, బోయిని కైలాసం, బండారి సాయిరాం,తదితరులు పాల్గొన్నారు.

# చేతిలో చిల్లిగవ్వ లేదు
# బతుకమ్మ పండుగను ఎలా నిర్వహించాలి

**-పంచాయతీ కార్యదర్శుల ఆవేదన**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
తెలంగాణలో పెద్ద పండగలు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ. ఈ పండగలను పల్లెల్లో ఘనంగా నిర్వహిస్తారు. బతుకమ్మ ఆఖరి రోజు ఆడపడుచులు అందరూ తమతమ గ్రామం సమీపంలోని చెరువు కట్టకు వెళ్లి బతుకమ్మను గంగమ్మ ఒడికి చేరుస్తారు. అయితే ఈసారి పల్లెల్లో పండుగ వాతావరణం కనిపించడం లేదు. దానికి కారణం నిధులు లేకపోవడమేనని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. బతుకమ్మ ఆడే స్థలాలను, పరిసరాలను శుభ్రం చేయించాలి. చెరువు కట్టలపై బతుకమ్మ ఆడతారు కాబట్టి అంతకు ముందే అక్కడ చెట్లను తొలగించాలి. అందుకు జేసీబీలు, డోజర్లను వినియోగిస్తారు. కానీ ఇప్పుడు వాటికి కూడా డబ్బులు లేవు. దీంతో ఏర్పాట్లు సరిగా జరగడం లేదు. కొన్నిచోట్ల పంచాయతీల్లో ఉన్న సిబ్బందితో చెట్లను తొలగిస్తున్నారు. కానీ వారికి పూర్తిస్థాయిలో సాధ్యం కావడం లేదు.

**"ఈసారి కష్టమే"**
బతుకమ్మ ఆడే ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు. ఈసారి అది కూడా కష్టంగానే కనిపిస్తోంది. ఎక్కడా ఏర్పాట్ల దిశగా అడుగులు పడటం లేదు. నగర పంచాయతీలు, మేజర్ పంచాయతీల్లో సంతల టెండర్ల ద్వారా ఆదాయం వస్తుంది. ఆ నిధులతో పండగల సమయంలో ఏర్పాట్లు చేస్తుంటారు. కానీ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఇచ్చే నిధులే దిక్కు. దీంతో అడుగు ముందుకు పడటం లేదు.

**"పంచాయతీ కార్యదర్శుల ఆవేదన"**
బతుకమ్మ పండగ నిర్వహణ కోసం పంచాయతీలకు నిధులు వస్తే వాటితో పనులు చేయించేవాళ్లమని కార్యదర్శులు చెబుతున్నారు. ఈసారి నిధుల కొరత కారణంగా పనులు జరగడం లేదని అంటున్నారు. తాము సొంతంగా ఎంతో కొంత ఖర్చు చేసినా పనులు పూర్తి కావడం లేదని చెబుతున్నారు. స్థానికంగా ఉన్న తాజామాజీ సర్పంచ్‌లు, తాజామాజీ ఎంపీటీసీలు, తాజామాజీ వార్డు మెంబర్లు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

**"బిల్లులు వస్తాయో.. రావో"**
ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. గ్రామాల్లో ఎక్కువ బీఆర్ఎస్ పాలకవర్గాలు ఉన్నాయి. దీంతో సొంతంగా డబ్బులు ఖర్చు చేసేందుకు తాజామాజీ సర్పంచ్లు, తాజామాజీ ఎంపీటీసీలు ముందుకు రావడం లేదు. ఇప్పుడు ఖర్చు చేస్తే మళ్లీ డబ్బులు వస్తాయో రావోనని భయపడుతున్నారు. దీంతో భారం అంతా పంచాయతీ కార్యదర్శులపై పడుతోంది. తమకు వచ్చేదే తక్కువ జీతం. దాంట్లో ఈ ఖర్చులు ఎలా భరించాలని కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు.

## మంత్రులను ఒప్పించి నీళ్లను మళ్ళించిన ఆలేరుల
## భగీరతుడు ప్రభుత్వ విప్ అయిలయ్యకు కృతజ్ఞతలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**
ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఇటీవల జరిగిన ఆలేరు మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు తుమ్మల నాగేశ్వరరావు ద్వారా సంబంధిత నీటి పారుదల శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో గందమల్ల రిజర్వాయర్ నీళ్లను ఆలేరు నియోజకవర్గంలో ప్రధానంగా ప్రవహించే పెద్ద వాగుకు మల్లించడం పట్ల ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అంకితభావానికి నిదర్శనం. వారికి మా ప్రాంత రైతులు, ప్రజల తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెల్పిన ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెసు పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్,మరియు మండల కమిటీ.

## ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాలలో
## పర్యటించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
1.యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రీతి లేడీస్ వేర్ బట్టల షాప్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. 2.మోట కొండూరు మండల కేంద్రంలో బాలాజీ ఎలక్ట్రికల్ హార్డ్ వేర్ షాప్ ని,అదే పట్టణంలో అన్నపూర్ణ దాబా ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అనంతరం దుర్గామాత మండపంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 3.బొమ్మలరామారం మండలం చీకటి మామిడి గ్రామంలో నందిని చికెన్ సెంటర్,అలాగే ఫ్యూచర్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. 4.బొమ్మలరామారం మండల కేంద్రంలో శివ యువజన సంఘం నెలకొల్పిన దుర్గమ్మతల్లి మండపంలో ప్రత్యేక పూజలు చేసి. నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటలిజెన్స్ విభాగం అధిపతి
## శివదర్ రెడ్డి ని కలిసిన బి.వెంకటేశ్వర్లు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
తెలంగాణా ఇంటలిజెన్స్ విభాగం అధిపతి బి శివదర్ రెడ్డి ఐపీఎస్ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్)నీ గురువారం ఆయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణా ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు.

## మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావును
## కలిసిన టీజేయు జిల్లా అధ్యక్షుడు షానూర్



**తరంగాలు ఆలేరు ఆర్సీ:**
తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర లీగల్ అడ్వైజర్, మాజీ ఎమ్మెల్సీ ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎన్ రామచందర్ రావుని శుక్రవారం రోజున హైదరాబాద్ లోని వారి నివాసంలో తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా మర్యాద పూర్వకంగా కలిశారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న బిజెపి
## స్టేట్ కౌన్సిలర్ మెంబర్ ఎలే చంద్రశేఖర్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ తల్లి అకాల మరణం చెందగా వారి ప్రార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలిపిన బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహ దాత కొండూరు
## భాస్కర్ సుజాత దంపతులకు సన్మానం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ పట్టణ కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా శివాజీ యువజన సంఘానికి దుర్గామాత విగ్రహం దాత వలిగొండ పట్టణ కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త భాస్కర మెడికల్ షాప్ యజమాని,కాంగ్రెస్ నాయకుడు కొండూరు భాస్కర్ సుజాత దంపతులు దుర్గామాత విగ్రహాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శిష్టి సతీష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అమ్మవారి విగ్రహాదాత కొండూరు భాస్కర్ సుజాత దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో
## మంచినీటి సహాయకులకు శిక్షణ





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం :**
కేసముద్రం మండలం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గల రైతు వేదిక యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహబూబాబాద్ జిల్లా మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వాటర్ క్వాలిటీ హ్యాండ్, హ్యాండ్ పంప్ రిపేర్, సింగిల్ ఫేస్, త్రీఫేస్ మోటార్ల రిపేర్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. మొదటిరోజు అయినా శుక్రవారం రోజు వాటర్ క్వాలిటీ పై గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో నర్మదా, డిఇ శ్రీనివాస్,ఎంపీడీవో ఉదయశ్రీ,ఏఈ అనూష,ఏ ఈ రాజేందర్ మరియు వివిధ గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## మృతురాలు బొంతు కమలమ్మ చిత్ర
## పటానికి నివాళులు అర్పించిన బండ్రు శోభరాణి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
తల్లి మరణంతో దుఃఖంలో ఉన్న నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ న్ని తెలంగాణ మహిళ సహకార అభివృద్ధి సంస్థ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి పరామర్శించారు. ఐదు రోజుల కిందట రామ్మోహన్ మాతృమూర్తి కమలమ్మ మరణించారు. నగరంలోని చర్లపల్లిలో రామ్మోహన్ నివాసానికి వెళ్లి వారి తల్లి కమలమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణి

**-ఆర్థిక సహాయం అందజేసిన సోమల వెంకటేష...**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ పాల సంఘం చైర్మన్ బండారు నరసింహులు అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ సర్పంచ్ సోమల వెంకటేష వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం తో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారి యాదగిరి,కోట జాంగిర్, పాముల రాజు గౌడ్,మడిగ వెంకటస్వామి,బొల్లారం జగదీష్, కోట జాన్సన్,సోమల బీరయ్య,ఎడవెల్లి జాంగిర్, జూపల్లి గణేష్,బండా చంద్రమౌళి, బండారి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## నేడు గిరి ప్రదక్షిణలో పాల్గొననున్న
## ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం రోజు ఉదయం 6:00గంటలకు గిరిప్రదక్షిణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొంటారు. కావున తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గంలోని భక్తులందరు పెద్దఎతున్న గిరిప్రదక్షిణలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# పైలట్ ప్రాజెక్ట్ సోలార్ మోడల్ గ్రామంగా సిరిపురం

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,విద్యుత్ శాఖ మంత్రి గౌ.శ్రీ మల్లు బట్టి విక్ర మార్క ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం లో పైలట్ ప్రాజెక్ట్ కింద సోలార్ మోడల్ గ్రామంగా సిరిపురం ను ఎంపిక చేయడం జరిగింది.ఈ క్రమంలో శుక్రవారం మధిర లోని సిరిపురం గ్రామంలో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, టి జి ఆర్ ఈ డి సి ఓ విసి & ఎండి అనిలా వావిళ్ళ,ఖమ్మం ఎస్ఈ, ఏ.సురేందర్,జియం ఐపీసీ మల్లికార్జున్, పంచాయితీ,వ్యవసాయ అధికారులు పర్యటిస్తూ పలువురు గ్రామస్థులు,రైతులతో పైలట్ ప్రాజెక్ట్ గురించి వివరించారు.సిరిపురం గ్రామంలో దాదాపు 1039 గృహ వినియోగదారులు, 520 వ్యవసాయ వినియోగదారులు ఉన్నారని అన్నారు.విద్యుత్ శాఖ,రెడ్కో ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగిందని అన్నారు. ఈ సర్వేలో గృహ వినియోగదారుల సర్వే పూర్తి అయ్యిందని,వ్యవసాయ సర్వీసుల సర్వే సగం పూర్తి అయ్యిందని,మిగతా సర్వీసుల సర్వే మరో మూడు రోజుల్లో పూర్తి అవుతుందని అన్నారు.ఈ సర్వీసుల వివరాలను పిఎం సూర్య ఘర్ పోర్టల్ లో నమోదు చేస్తున్నామని వివరించారు. సిరిపురం లోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగహన




సదస్సులో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ..... గ్రామస్థులకు,రైతులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ లు పెట్టాలని,అలాగే వ్యవసాయ పంపు సెట్ల కు కూడా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో ఆవగాహన కల్పించామన్నారు.సౌర ప్యానెల్స్ ప్రాముఖ్యత గురించి వివరించామని,పైలట్ ప్రాజెక్టు క్రింద సిరిపురం గ్రామాన్ని ఉప ముఖ్యమంత్రి , విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్ర మార్క మధిర నియోజకవర్గం లో చేపట్టడం జరిగిందని,ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని పేర్కొన్నార.ఏ విధమైన ఆర్థిక భారం లేకుండా ఈ ప్రాజెక్ట్ చేపడుతున్నామని తెలియజేశారు.సౌర ప్రాజెక్టు పూర్తయిన తర్వాత వినియోగదారులు మిగిలిన విద్యుత్తును డిస్కంకు విద్యుత్ సరఫరా చేయవచ్చని తద్వారా ఆదాయం లభిస్తుందన్నారు.ఆర్థిక ప్రయోజనాలు,స్వయం సమృద్ధిగా దిశగా ఎదుగుతారన్నారు.సౌర ప్యానెల్స్ ఏర్పాటుకు తగిన రూఫ్ లేని 201 గృహ సేవల కోసం,టీజీ ఆర్ ఇ ఈ సి ఓ విసి &ఎండి తో మాట్లాడి హై-రైజ్ స్ట్రక్చర్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించమని సూచించారు.సమీప రైతులు ఒక వేదికగా చేరి,ఒకే ప్రదేశంలో సౌర ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవచ్చు అని అన్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పునరుత్పాదక శక్తి ప్రోత్సహించడం, స్థానిక గ్రామస్థులకు ఆర్థిక ప్రయోజనాలను అందేలా చేయడం పర్యావరణ పరిరక్షణను సాకారం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు.బొగ్గు తదితర శిలాజా ఇంధనాల ద్వారా పర్యావరణనికి హాని కలగడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తుందని ఇలాంటి దుష్ పరిణామాలను నివారించడానికి సౌర విద్యుత్ ఆవశ్యకత ఎంతైనా ఉందని ఈ సందర్భంగా వివరించారు.కావున ప్రతి ఒక్కరూ పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన సిరిపురం గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలన్నారు.

## ప్రతి కుటుంబంలో వివరాలను పక్కాగా సేకరించాలి

**-అదనపు కలెక్టర్ డి. మధు సూదన్ నాయక్**

**-ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**



కూసుమంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపికైన గ్రామాలలో ప్రతి కుటుంబం వివరాలను సజావుగా సేకరించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ తెలిపారు.శుక్రవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ధర్మతండాలో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.సర్వే ద్వారా కుటుంబాల నుంచి సేకరిస్తున్న వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన సమాచారాన్ని పూర్తి స్థాయిలో కుటుంబం దగ్గర నుంచి సేకరించాలని,గ్రామంలో ఏ కుటుంబాన్ని విడిచిపెట్టకుండా ప్రతి ఒక్కరి వివరాలను పకడ్బందీగా సేకరించి నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ మండల ప్రజలకు పోలీస్ శాఖ వారి విజ్ఞప్తి

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ప్రజలకు పోలీసు శాఖ వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కావున మండల ప్రజలు వాటిపట్ల అప్రమత్తముగా ఉండవలసిందిగా కోరుతున్నాము. మన ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో బైక్ ల దొంగతనాలు మరియు పశువుల దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు, స్నాచింగ్లు, రాబరీలు, ప్యాకెట్లు ముఖ్యముగా ఆడవాళ్లు బయట పండుకునేటప్పుడు విలువైన వస్తువులను జాగ్రత్త పరుచుకోవాలి. అలాగే మీ ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలు బిగించుకోవాలి. మీకేమైనా పరాయి వారిపై అనుమానం కలిగిన వెంటనే 100 కి వెంటనే కాల్ చేయాలి. కావున మండల ప్రజలు అందరూ దొంగతనాల పట్ల అవగాహన కలిగి ఉండి దొంగ తనాలు జరగకుండా నివారించుటకు రాత్రి వేళల్లో తమ తమ గ్రామాలలో గ్రామ యూత్ మరియు గ్రామ కమిటీల ద్వారా గస్తీ నిర్వహించుకొని పోలీస్ శాఖ వారికి సహకరించవలసిందిగా కోరుతున్నాము. మనం జాగ్రత్తగా ఉందాం ఇతరులను జాగ్రత్తపరుద్దాం. డోర్ డెలివరీ అంటూ ఎవరైనా పరాయి వారిని ఇంటి పరిసరాలలోకి రానీయకూడదు. జాగ్రత్తలు పాటించండి ఇతరులను జాగ్రత్తగా పరచండి. మన ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని పోలీస్ శాఖ వారు మీకు అందుబాటులో ఉండి మీకు సహకరిస్తారు. అనుమానం కలిగిన వెంటనే 100 కి వెంటనే కాల్ చేయవలసిందిగా కోరుతున్నాము. మీరు జాగ్రత్తగా ఉండండి. పోలీస్ శాఖ వారికి సహకరించండి. మనం జాగ్రత్తగా ఉందాం. పోలీస్ శాఖ వారికి సహకరిద్దాం అని పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆత్మకూరు(ఎం) మండల సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ కృష్ణయ్య.

## జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ప్రభుత్వాలు మానుకోవాలి

**- సుప్రీంకోరు**



ప్రభుత్వాలను విమర్శించడం జర్నలిస్టుల హక్కు.. విమర్శించినంత మాత్రాన కేసులు పెట్టడం తప్పు.అభిషేక్ ఉపాధ్యాయ్ అనే జర్నలిస్ట్‌పై యూపీ పోలీసులు నమోదు చేసిన FIR ను పరిశీలిస్తూ సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

## పండగ పూట జీతాల కోసం ఎదురుచూపు

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**



తెలంగాణ రాష్ట్రంలో ఐకెపి వివో ఏలు గా విధులు నిర్వహిస్తున్నాము అయితే ప్రస్తుతము మాకు వచ్చే జీతం 5000/- రూపాయలు గవర్నమెంట్ ఏర్పడిన మొదటి నాలుగు నెలలు ఒకటవ తారీఖు నాడు జమైనాయి కానీ ప్రస్తుతము జూన్ జూలై ఆగస్టు నాటి వేతనాలు రాలేదు గౌరవ మాన్యశ్రీ సీతక్క చొరవ తీసుకొని మా కుటుంబాలకు పండగ పూట ఆనందంతో మా పిల్లాపాపలతో పండగ ఆనందంగా జరుపుకోవాలని తక్షణమే వేతనాలు రిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ సందర్భంగా శుక్రవారం రోజు నాడు కేసముద్రం లో స్టేషన్ వివో ఆఫీస్ లో వివో ఏల యూనియన్ మీటింగ్ మండల అధ్యక్షుడు భూక్య నెహ్రూ అధ్యక్షతన మీటింగ్ నిర్వహించగా పని భారం అధికమవుతుంది అయినా కూడా ఎంతో ఓపికగా ఎంతటి పని కల్పించిన సునహసంగా పనిచేయడానికి ముందు వరుసలో ఉంటాము కానీ సకాలంలో నెల నెల జీతాలు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాధా యూనియన్ కోశాధికారి అనసూయ, రమేష్, రజిత, సుశీల భాషా మియా సునీత, లావణ్య, నిర్మల స్వర్ణలత రామ్మూర్తి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## శస్త్ర చికిత్సకు ఎల్ ఓ సిల మంజూరు

**-ఎంపీ వద్దిరాజు సిఫారసు**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
అనారోగ్యంతో బాధపడుతూ.. శస్త్ర చికిత్స చేయించుకునే స్థోమత లేని ఇద్దరికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అండగా నిలిచారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాదితులకు చెరో రూ.2 లక్షల రూపాయల చొప్పున మొత్తం రూ.4 లక్షల ఆర్థిక సాయం అందేలా చేశారు.ఈ మేరకు వారికి ఎల్వోసీ మంజూరు పత్రాలు అందజేసి.. శస్త్ర చికిత్సకు సాయపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ములకలపల్లి మండలం వేపలగడ్డకు చెందిన వై.వెంకటేశ్వర్లు,కొణిజర్ల మండలం పెద్ద గోపతి గ్రామానికి చెందిన బి.హారికలు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వేర్వేరుగా. స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్స కోసం వెళితే..హైదరాబాద్ కు వెళ్లాలని సూచించారు.ఈ మేరకు నిమ్స్ ఆసుపత్రిలో సంప్రదించడంతో.. శస్త్ర చికిత్స చేయాలని అందుకు భారీగా ఖర్చు అవుతుందని అక్కడి వైద్యులు తెలిపారు.దీంతో ఆ కుటుంబాలు వైద్య సాయం కోసం ఖమ్మంలో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సంప్రదించారు.ఎంపీ రవిచంద్ర సిఫారసు మేరకు..తెలంగాణ ప్రభుత్వం చెరో రూ.2 లక్షలను మంజూరు చేస్తూ.. ఎల్వోసీ లు జారీ చేసింది.వీటిని ఎంపీ రవిచంద్ర కార్యాలయ సిబ్బంది బాధితులకు అందజేశారు.

## వడ్డేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఐనవోలుకు బదిలీ

**-అభివృద్ధి శూన్యం -పాలకుల నిర్లక్ష్యమే కారణం**

**కాడబోయిన లింగయ్య**

**తరంగాలు ప్రతినిధి/**




ఐనవోలు: ఐనవోలు మండలంలో ఎంపీడీవో కార్యాలయం ఉండాలని సిపిఎం ఆధ్వర్యంలో అనేక సార్లు ఆందోళన పోరాటాలు నిర్వహించి దానిని ప్రభుత్వం దృష్టికి,స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లినట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య తెలిపారు.ఎన్నో ఆందోళన పోరాటాల కష్ట ఫలితమే వడ్డేపల్లి లో ఉన్నటువంటి ఎంపీడీవో కార్యాలయాన్ని ఐనవోలు మండలానికి బదిలీ కారణమని అన్నారు. అదేవిధంగా అయినవోలు మండలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగి ఇంత కాలమైనా భవన నిర్మాణ కార్యక్రమాలు చేపట్టలేదని, దీనికి పాలకుల నిర్లక్ష్యమే కారణమని, వాటిని ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని, లేకుంటే ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని కాడబోయిన లింగయ్య ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నీళ్ల బిందెలతో రోడ్డు ఎక్కిన మహిళలు

**తరంగాలు/ ఉమ్మడి అదిలాబాద్ ప్రతినిధి :**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలంలోని బిబ్రా గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నా కూడా అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామంలో పైపులైను సరిగ్గా లేకపోవడంతో ఎస్సీ కాలనీవాసులకు నీళ్లు రావడం లేదు.ఈ విషయం గురించి గ్రామస్తులు గ్రామపంచాయతీ సెక్రటరీని అడగడం తో పాటు కలెక్టర్ కి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామానికి చేరుకొని సంబంధిత అధికారులను ప్రశ్నించగా వారు స్పందించకపోవడంతో గ్రామ మహిళలు మంచినీళ్ల బిందెలతో రోడ్ ఎక్కి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని,మా దళితులను ఎవ్వరు పట్టించుకోవడం లేదుని,దళితులు అంటే చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు.మేము చేసిన తప్పేమిటి దళితులుగా పుట్టడమే తప్పా,మా మీద దయచూపి వెంటనే నీళ్ల సమస్యని తీర్చాలంటూ డిమాండ్ చేశారు.లేని పక్షాన దళితులను చిన్నచూపు చూస్తే దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ని ముట్టడిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,డోంగ్రి గణపతి,జుమిడి ప్రకాష్, దుర్గం సావిత్రి,దుర్గం తీర్పతమ్మ,జుమిడి విజయ జుమిడి జామున,జుమిడి సేవంతా గ్రామ పెద్దలు మాహిళాలు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



**తరంగాలు/అశ్వరావుపేట/**
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మరియు పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు సులభతరంగా అందించేందుకు అన్ని పథకాలు ఒకే కార్డ్ మీద అందించాలానే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అందులో భాగంగా ఈ రోజు పైలట్ ప్రాజెక్ట్ గా దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబందిత అధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామస్తులకు పూర్తి అవగాహన కలిగించి వారి నుంచి వివరాలు సేకరిస్తూ డిజిటల్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, స్థానిక నాయకులు, అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి లో యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ క్యాంప్



తరంగాలు ప్రతినిధి/చెన్నూర్
మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని, విలేజ్ మందమర్రి లో విష జ్వరాలతోని మలేరియా టైఫాయిడ్, వ్యాధులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవడం జరుగుతుంది. స్థానిక నాయకులు యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి నయీమ్ దృష్టికి రావడంతో తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమేష్ గారిని సంప్రదించగా విలేజ్ మందమర్రి లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాల్సిందిగా, కోరడం జరిగింది. వారు స్పందిస్తూ తక్షణమే వారి సిబ్బందిని అప్రమత్తం చేసి వారి మెడికల్ సిబ్బందిని, విలేజ్ మందమర్రి కి పంపడం జరిగింది. మెడికల్ క్యాంపు సిబ్బంది మాట్లాడుతూ.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, చుట్టూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా కోరడం జరిగింది. స్థానిక నాయకులు నయీమ్ మాట్లాడుతూ ప్రజలు స్థానిక మెడికల్ క్యాంపును సద్వినియోగం తీసుకోవాల్సిందిగా అనవసరమైన ప్రైవేట్ హాస్పిటల్ వెళ్లకుండా ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని, అలాగే డాక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది. ఎన్ సుజాత, జి రాజేశ్వరి, ఎన్ జ్యోతి, జి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు..

**-డీఎస్పీ రాజశేఖర్ రాజు**







తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ 04.10.2024న, మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ టూ టౌన్ పియస్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, మరియు ట్రాఫిక్ సిబ్బంది, టూ టౌన్ పియస్ సిబ్బంది తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసి బస్ స్టాండ్ లో ఆటో డ్రైవర్లతో మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో, డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, జనానికి ఇబ్బంది కలిగించే విధంగా పార్కింగ్ చేయవద్దని, నిబంధనల ప్రకారం నడుచుకోవాలని హెచ్చరించారు. లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే, ఆటోలకు నెంబరింగ్ కనిపించే విధంగా ఉండాలని, ప్రతి ఒక్కరు తమ ఆటోకు సంబంధించిన పేపర్లను కలిగి ఉండాలని మరియు ఆటోలు ఇష్టానుసారం నిలపకుండా ఇతరులకు ఇబ్బంది కలగచేయకూడదని వారికి తెలియజేశారు.

## దుర్గామాతకు కుంకుమార్చన చేసిన భక్తులు



తరంగాలు, ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం రోజు నవరాత్రి ఉత్సవాలు అందుకుం టున్నటువంటి దుర్గామాత ఉత్సవ కార్యక్రమంలో కుంకుమ అర్చన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు గ్రామస్తులు. ఆలయ చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్ దంపతులు పాల్గొన్నారు.

## బొబ్బసోమిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్, ఎంపీ బలరాం నాయక్



తరంగాలు -నర్సింహులపేట
వైరల్ జ్వరంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డినీ పరామర్శించిన డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మానుకోట పార్లమెంట్ ఎంపీ బలరాం నాయక్.. ఇటీవల కాలంలో తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న పెద్ద నాగారంస్టేజి సర్పంచ్ సోమిరెడ్డి ఆరోగ్య పరిస్థితులను రామచంద్రనాయక్ అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాలని వారు ఆరోగ్యం పట్ల తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, దంతల పల్లి అధ్యక్షులు బట్టు నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, శేరి రామకృష్ణ, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రభావిత గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-సైలో బంకర్ కాలుష్య నియంత్రణకు పటిష్ట చర్యలు





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :సత్తుపల్లి :
సింగరేణి ప్రభావిత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయితో కలిసి సత్తుపల్లి మండలం లోని సింగరేణి ప్రభావిత కిష్టారం గ్రామంలో పర్యటించి కాలుష్యం,బాంబు పేలుళ్ళు, వర్షాలతో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు.సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన సైలో బంకర్ ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నీరు,వాయు, ఇతరత్రా కలుషితం అవుతున్నాయని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సింగరేణి భూ నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...కొంత మంది చేసే త్యాగాల కారణంగా అందరికీ లాభం లభిస్తున్నప్పటికీ,త్యాగాలు చేసిన వారిని ఆదుకోవాల్సిన బాధ్యత తమపై ఉంటుందని అన్నారు.సైలో బంకర్ నుంచి వచ్చే కాలుష్యాన్ని మరింత అరికట్టేందుకు సింగరేణి జీఎం తో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.కాలుష్య ప్రభావాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. లబ్లాస్టింగ్,వర్షాల కారణంగా ఇండ్లు శిథిలావస్థలో ఉన్నాయని,వాటిని అక్కడే మళ్లీ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని,సింగరేణి జిఎం వద్ద ఇప్పటికే ఇండ్ల నిర్మాణం కోసం కొంత నిధులు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన నిధులను విడుదల చేయించి ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా అయ్యే విధంగా చూస్తామని అన్నారు. గ్రామాల్లో ఉండాల్సిన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలు,వైకుంఠ దామాలు,త్రాగునీటి సరఫరా, మొదలగు సౌకర్యాలు కల్పించాలని,ఆ దిశగా సింగరేణి సంస్థతో కలిసి పని చేస్తామని అన్నారు.పాఠశాలలో ఉన్న విద్యార్థుల కోసం డిజిటల్ క్లాసు రూమ్,వంట గదులు,సోలార్ ప్యానెల్స్ మొదలగు సౌకర్యాలను వెంటనే కల్పించాలని అన్నారు. రాబోవు తరాలను ఆదుకునే బాధ్యత మనపై ఉన్నందున వీటిని వెంటనే చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి చేయగలిగే ప్రతి పని పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి మాట్లాడుతూ,ఓపెన్ కాస్ట్ మైనింగ్ వచ్చిన తర్వాత కిష్టారం గ్రామం ఎలా మారిందో మనందరం గమనించామని,ఇక్కడి పరిస్థితుల గురించి మేలు చేయడం కోసం వాగ్దానం చేశామని అన్నారు. ప్రజల సంక్షేమం,ఆరోగ్యం ముఖ్యమైన ఉద్దేశంతో ఈ సమస్యను అసెంబ్లీలో లేవ నెత్తడం జరిగిందని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకు వెళ్లడం వల్ల కొన్ని చర్యలు తీసుకున్నారని అన్నారు. వర్షాకాలంలో చాలా ఇండ్లు దెబ్బ తిన్నాయని, ప్రజలు ఇండ్లలో ఉండలేని పరిస్థితి ఉందని, ప్రత్యేక సర్వే నిర్వహించి అందరికీ న్యాయం చేయాలని ఎమ్మెల్యే అన్నారు. సైలో బంకర్ ద్వారా కలిగే కాలుష్యాన్ని,అంబేద్కర్ నగర్,ఎస్సీ, బీసీ కాలనీలోని ఇండ్ల పరిస్థితులను కలెక్టర్ పరిశీలించారని,సమస్యలను ప్రజలు కూడా నివేదించడం జరిగిందని,వీటిని దృష్టిలో ఉంచుకొని న్యాయమైన పరిష్కారం వచ్చేలా చూడాలని,అప్పటి వరకు ప్రజలకు అండగా ఉండాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్ గౌడ్,సత్తుపల్లి తహసీల్దార్ యోగేశ్వర రావు,ఎంపిడిఓ చిన్న నాగేశ్వరరావు,సింగరేణి అధికారులు,మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలి.

-ఖమ్మ జిల్లా దళిత క్రైస్తవుల డిమాండ్.
-ప్రముఖ అడ్వకేట్ పల్ల రాజశేఖర్




తరంగాలు/ఖమ్మం టౌన్/
అక్టోబర్ 22న ఎస్సీ క్రైస్తవుల కమిషన్. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కేజీ బాలకృష్ణన్.ఎస్సీ క్రైస్తవులకు ఎస్సీ హెూదా కేంద్ర ప్రభుత్వం తీసివేసే కుట్ర.ఖమ్మం నగరం తెలంగాణ దళిత క్రైస్తవ సమావేశం జరిగినది ఈ సమావేశములో అడ్వకేట్ పల్లా రాజశేఖర్ పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా డోర్నకల్ డైయోసిస్ బిషప్ ది రైట్ రెవరెండ్ డాక్టర్ కే పద్మారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోపల్లా రాజశేఖర్ మాట్లాడుతూ ఈ సమావేశం ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 1950 పారా నెంబర్ 3 ఆఫ్ కాన్స్టిట్యూషన్ఒక్క సవరణపై నిర్వహించుట జరిగినది. ఆర్డర్ ప్రకారం మొదటిగా సిక్కులను, బౌద్ధులను ముస్లింలను, క్రైస్తవులుగా ఎవరైనా షెడ్యూల్ కులమునకు చెందిన వారు పై మతంలోనికి మారిన ఎడల షెడ్యూల్ కులాలుగా పరిగణింపబడరు. ఈ ఆర్డర్లో 1956లో సిక్కుల పోరాట ఫలితంగా మరియు 1990లో బౌద్ధుల పోరాట ఫలితంగా వీరిని ఎస్సీలో కలపటం జరిగినది. దళితులు ఎవరైనా ఇస్లాం మతమునకు కానీ క్రైస్తవ మతంలోనికి కానీ మారిన యెడల వారి యొక్క సామాజిక స్థితిగతులు కానీ ఆర్థిక స్థితిగతులు గాని వివక్ష మారలేదు మారలేదు.ఎన్నో క్రైస్తవ సంఘాల పోరాటాల ఫలితంగా ప్రభుత్వము జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్ను అక్టోబర్ 22న నియమించినది. ఈ కమిషన్ కు మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె జి బాలకృష్ణన్ నాయకత్వం వహించారు ఇందుమూలముగా దళిత క్రైస్తవ సోదర సోదరీమణులకు తెలియజేయునది ఏమనగా అతి తక్కువ సమయంలోనే కమిషన్ తెలంగాణ రాష్ట్రమునకు రానున్నది కావున దళిత క్రైస్తవు లందరం ఐక్యమత్యంతో పెద్ద ఎత్తున పాల్గొని దళిత క్రైస్తవులను ఎస్సిలు గా పరిగణించాలని విన్నవించుకుందాం దీనికిగాను మనమందరం సిద్ధపడి అందరం ఆపై మన హక్కుల కోసం పోరాటం చేద్దాం "మతం మారితే కులం మారదు! భారత ప్రజలందరికీ ఒక న్యాయం - భారత దళితులకు ఒక న్యాయమా?" ఈ సమావేశంలో రెవరెండ్ డాక్టర్ వి. విశ్వం ఖమ్మం గ్రూప్ చైర్మన్, ఏర్పుల కిషోర్ ఖమ్మం గ్రూప్ సెక్రటరీ, రెవరెండ్ పి రమేష్, గ్రూప్ చైర్మన్ ఎన్ఎస్పి, పల్లా కిషోర్ ట్రెజరర్, కనపర్తి సంజీవరావు ట్రెజరర్, బొబ్బరడ జోసెఫ్ రామారావు సెక్రటరీ, కామ ప్రభాకర్, ఏర్పుల సురేష్, పేరం మల్లయ్య, చిరంజీవి, రాసమల్ల ప్రశాంత్, ఆమడాల ఉపేందర్ ఇతర సంఘ నాయకులు గురువులు పెద్ద ఎత్తులో పాల్గొని జయప్రదం చేయటం జరిగింది

# మత్తడి పేల్చిన సంఘటనలో ప్రభుత్వ పక్షపాత వైఖరి శోచనీయం



తరంగాలు ప్రతినిధి/చెన్నూర్
చెన్నూరు శనగ కుంట మత్తడి పేల్చివేసిన సంఘటనలో ప్రభుత్వం పక్షపాత వైఖరి ప్రదర్శించిందని, పోలీసుల పై ఒత్తిడి తెచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకులను తప్పించారని భారతీయ జనతా పార్టీ పెద్ద పెల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆరోపించారు. స్థానిక చెన్నూరు బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు జాడి తిరుపతి, పట్టణ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌరవ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి గారు కేసు లోతుగా విచారించాలని బిఆర్ఎస్ బిజెపి నాయకులు ఎవరున్నా కఠినంగా శిక్షించాలని వీడియో విడుదల చేయడంతో పోలీస్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులను పక్కనపెట్టి ఇతర పార్టీల సానుభూతి పరులపై కేసులు నమోదు చేసి పంపించారని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా బాంబు పేలిన సంఘటనలు ఎక్కడ జరిగిన "ఎన్ ఐ ఏ" విచారణ జరుగుతుందని. ఈ కేసులో మాత్రం కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులను తప్పించడానికి స్థానిక పోలీసులతో విచారణ జరిపించి. కేసును తప్పుదోవ పట్టించారని ఆయన అన్నారు. ఇప్పటికైనా గౌరవ వివేక్ వెంకటస్వామి గారు స్పందించి. ఈ కేసు నిష్పాక్షికంగా విచారణ జరగడానికి "ఎన్ ఐ" కు అప్పగించాలని కేసులో ఏ పార్టీ నాయకులు ఉన్న ఎంత పెద్ద నాయకులు ఉన్నా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పీల్చిన సంఘటనలో పేలుడు పదార్థాలు ఎక్కడ నుంచి లభ్యమయ్యాయి అని విచారణలో క్లారిటీ ఇవ్వకుండా ఒకసారి సింగరేణి పేలుడు పదార్థాలని. మరోసారి నలగొండ నుంచి తెచ్చారని ప్రకటనలు చేయడం కేసు విచారణ సరిగా జరగలేదనటానికి నిదర్శనం అని ఇప్పటికైనా పేలుడు పదార్థాలు ఎక్కడి నుంచి వచ్చినయ్. ఎవరు తీసుకొచ్చినారు. ఒకవేళ పేలుడు పదార్థాలు సింగరేణికి చెందిన వైతే సింగరేణి అధికారులు ఎవరు ఇచ్చారు ఎవరు నిందితులకు అందజేశారు అనే విషయంపై సమగ్ర విచారణ జరిపించి. వారిని కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. వాటి వివరాలను తక్షణమే ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు, గొర్రె పెల్లి వెంకట నరసయ్య, తుమ్మ శ్రీ పాల్ కౌన్సిలర్లు, కమ్మల శ్రీనివాస్, కేవీఎం శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు మౌనిక రౌతు శంకర్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తలారి రాజులు, బిసి మోర్చా పట్టణ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్, సీనియర్ నాయకులు మారగోని మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవులను సంపూర్ణంగా అమలు చేయడంలేదు

**-డిఇఓ ఆఫీసు ముందు నిరసన ధర్నా**
**-దద్దరిల్లిన ఖమ్మం డి.ఈ. ఓ ఆఫీస్**
**-ఉలిక్కిపడ్డ విద్యాశాఖ అధికారి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** దసరా సెలవులు అమలు చేయని ప్రైవేట్ స్కూల్స్ పైన చర్యలు తీసుకోవాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పురామారావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన దసరా సెలవులను సంపూర్ణంగా అమలు చేయాలని కోరుతూ శుక్రవారం ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ ) కార్యాలయం ముందు టి పి టి ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ కి వినతి పత్రం ఇస్తూ,రామారావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ, దసరా పండగలకు అక్టోబర్ 2వ తారీకు నుండి 14 వ తారీకు వరకు సెలవులు ప్రకటించింది. ఈ సెలవులను యాజమాన్యాలు సంపూర్ణంగా అమలు చేయటం లేదని జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం సమర్పించారు. ఈరోజు నుంచి ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూల్స్ దసరా సెలవులు ఇవ్వాలని ఇవ్వనట్లయితే, డీఈవో ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ముందుగా డిఇఓ రూమ్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ మాట్లాడుతూ ,ఈరోజు నుంచి ఏ ప్రైవేట్ స్కూల్స్ సెలవుల్లో స్కూల్ నడిపిన అట్టి స్కూల్ పైన శాఖపరమైనచర్యలతో పాటు లక్ష రూపాయలు జరిమానా విధిస్తామని జనం సమక్షంలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు చౌహాన్ చౌదరి, జి. నాగరాజు, బి.కోటేశ్వరరావు సురేషు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ఆసుపత్రుల పై కఠిన చర్యలు

**-వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ...**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** నిబంధనలు పాటించని ఆసుపత్రుల పై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. శుక్రవారం నర్సంపేట ఐఎంఏ హాల్ లో డివిజన్ స్థాయి పి సి పి ఎన్ డి టి యాక్ట్, క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ ఆక్ట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్మన్ హోదాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ హాజరై మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ ,క్లినిక్కులు, పోలీక్లినిక్కులు,నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని కోరారు. సమావేశంలో కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. నర్సంపేట డివిజన్లోని అన్ని క్లినిక్కులు, పోలీ క్లినిక్కులు,ల్యాబులు హాస్పిటల్స్ ,వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు,కంటి దావకానలు,క్లినిక్కులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,అలాగే ఆయుర్వేద, యునాని, హెూమియో,సిద్ధ,యోగ, నేచురోపతి వంటి అన్ని దావకానలు క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ వేసి సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రలపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలోని ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్, హాస్పిటల్స్,ఆయుష్ సెంటర్లను కూడా తనికీ చేసి నిబంధనల ప్రకారం లేని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆర్ఎంపీలు,పీఎంపీలు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని వారి కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని తెలిపారు.

ఎ ప్రైవేట్ హాస్పిటల్స్ నర్సింగ్ హెూమ్ లలో ఆయుష్ వైద్యులని డ్యూటీ మెడికల్ ఆఫీసర్ గా కానీ (లేదా) వైద్యం చెయటంకు గాని నియమించుకోకూడదని, నియమించుకున్నచో చట్ట ప్రకారం అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా ఎఫ్ ఎం జి ఈ టెస్టులో ఉతీర్ణులై,తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తర్వాతనే హాస్పిటల్స్ లో వైద్యము చేయాలని తెలిపారు. కొంత మంది విదేశాలలో చదివి వైద్యులు ఎఫ్ ఎం జి ఈ పరీక్షా పాస్ కాకుండానే హాస్పిటల్స్ లో పని చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని మా ప్రత్యేక బృందాల తానికీలలో వైద్యులు పాస్ కాకుండా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ లేకుండా పని చేస్తున్నటైతే ఆ హాస్పిటల్స్ యాజమాన్యం పై, వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హెచ్చరించారు. ప్రతి వైద్యుడు తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ లెజబుల్ గా మాత్రమే వ్రాయాలని కోరారు. ప్రతి క్లినిక్,పోలీక్లినిక్,నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ ఆయుష్ క్లినికల్,పోలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయి ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు,ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలనీ,ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలని , అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారి,వారి ఇంస్టిట్యూట్లో పని చేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నంబర్లు,వారి వారి విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు ప్రతి హాస్పిటల్,నర్సింగ్ హెూమ్ వారు నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని లేనిచో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నర్సంపేట డివిజన్లో సి-సెక్షన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉంటుంది అనవసరంగా ఇండికేషన్ లేకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే అట్టి డాక్టర్లపై చర్యలతో పాటు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎం టి పి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబండలంకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షలో అబార్షన్ చేయాలని రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల అబార్షన్ చేసిన వారి వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో అందించాలని కోరారు. నడుపుకోవడానికి అర్హులు ఆలా పెట్టుకున్నారని మా ప్రత్యేక తనికీ బృందాలు గుర్తించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు వచ్చిన జబ్బుల గురుంచి పేషెంట్లకు తప్పనిసరిగా వారికీ అర్ధమయ్యే భాషలో వివరించాలని,జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు,బాధ్యతలు ప్రతి ఆసుపత్రలో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ కోరారు. మలేరియా,డెంగ్యూ,టీబీ, ఎయిడ్స్ వంటి వ్యాధులు సోకిన వారి వివరములు ప్రతినెలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలపాలని కోరారు. జిల్లాలో తనికీ బృందాలు నిరంతరం క్లినిక్కులు, ఆస్పత్రులు,తనికీ చేస్తుంటాయని, ఱతనికీ అధికారులు అడిగిన వెంటనే అన్ని రకాల అనుమతులకు సంబందించిన సర్టిఫికెట్లు, సిబ్బంది వివరములు ధరల పట్టికలు చూపించవలెనని కోరారు. ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ ఇచ్చిన ఆదేశాలను నేటి నుండి అమలు చేస్తామని ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పి సి పి ఎన్ డి టి ఆక్ట్ లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా మానవీయ దృక్పథంలో వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని మరియు లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ,ఏసీపీ కిరణ్ కుమార్,సూపరి రెంటెండెంట్స్ డాక్టర్ కిషన్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారిని డాక్టర్ పద్మశ్రీ, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ జెయుడు, సెక్రెటరీ డాక్టర్ భారతి ,ప్రభుత్వ ప్రైవేటు దావకానల డాక్టర్లు ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ఎస్ ఓ విజయలక్ష్మి, సిడిపిఓ శ్రీదేవి ,ఐసిడిఎస్ ,వైద్య శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# అర్.వి బ్రాండ్ బట్టల షాప్ ను ప్రారంభించిన...

**-నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.**

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కనకం వంశీ నెక్కొండ రైల్వే స్టేషన్ నెహ్రూ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న అర్వి బ్రాండ్ ఫ్యాషన్స్ షాప్ ని నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్,పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఎ జీ పి అడ్వకేట్ బండి శివకుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భాను, ఈదునూరి దిలీప్,తదితరులు పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మికుల ప్రాణాలకు అభయ హస్తం - కాటమయ్య రక్షణ కవచం

**-మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్ర నాయక్**



**తరంగాలు-మరిపెడ**
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల రక్షణ కోసం ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రత్యేకకిట్ ఏర్పాటు చేయగా గౌడన్నలకు కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ లఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షులు బట్టు నాయక్, కొరివి మండల పార్టీ అధ్యక్షులు వీరభద్రం, మైనార్టీ మండల నాయకులు తాజుద్దీన్, డోర్నకల్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ వివిధ గ్రామాల నాయకులు ఎక్సైజ్ శాఖ అధికారులు, గౌడ్ అన్నలు తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థుల సమస్యల పై ఎస్సీ కమిషనర్ శ్రీదేవి కి వినతి పత్రం.

**-తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ.**
**-విద్యార్థుల డైట్ బిల్లు విడుదల చేయాలి,సొంతభవనాలు,మెస్ చార్జ్ పెంచాలి.**
**-విద్యాశాఖ మంత్రిని,సంక్షేమ శాఖ మంత్రిని కేటాయించాలి.**



**తరంగాలు/హైదరాబాద్ సిటీ/** తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల కమిషనర్ శ్రీదేవి మేడం ని కలవడం జరిగింది .రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సమస్యలు ఎస్సీ సంక్షేమ హాస్టల్స్ వెంటనే పెండింగ్లో ఉన్న బడ్జెట్లను రిలీజ్ చేయాలని రెండు సంవత్సరాల నుంచి ఎన్ని అద్దే భవనాల అద్దెలు విద్యార్థుల మేచార్జులు మరియు వర్కర్ల జీతాలు తదితరుల పెండింగ్ బడ్జెట్లో అన్ని కూడా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసే విధంగా కమిషనర్ నీ కలసి అన్ని రకాల సమస్యల పై చర్యలు తీసుకోవాలని ఈరోజు టి ఎస్ ఎస్ ఏ రాష్ట్ర నాయకత్వం తరఫున కూరెళ్ళ మహేష్ కుమార్ మరియు గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జి మేడి నాగరాజు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సుధాకర్ తదితరులు నాయకులు పాల్గొనడం జరిగింది.

# మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు ప్రారంభోత్సవాలు.

**-వ్యాపార అభివృద్ధి దినదినాభివృద్ధి చెందాలని ఆశిస్తున్న నేతలు**



**లతరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు వ్యాపార సంస్థలు, వాణిజ్య సమయాల ప్రారంభోత్సవాల్లో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి వ్యాఖ్యలు వ్యాపార రంగం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని, ప్రారంభించిన వ్యాపార వాణిజ్య సమయాలు విజయవంతంగా నడవాలని, యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభించాలని కోరుతున్నామని ఎంపీ రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంస్థలు ప్రజలకు సేవలు అందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని, దాని ద్వారా మిర్యాలగూడలో కొత్త అవకాశాలు సృష్టవుతాయని చెప్పారు. బిఎల్ఆర్ ఆకాంక్షలు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ, ప్రారంభోత్సవాలు విజయవంతంగా జరగాలని, ప్రారంభించిన వ్యాపార సంస్థలు బాగా పుష్పించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ వాణిజ్య సమయాలు స్థానిక వ్యాపారవేత్తల పటిష్ఠతకు తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. లడిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఆశయాలు, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, ఈ వ్యాపార వాణిజ్య సంస్థలు రోజురోజుకు అభివృద్ధి చెందాలని, వ్యాపార రంగం లోకల్ యువతకు, ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆశిస్తున్నామని తెలిపారు. "ఈ సంస్థలు స్థానిక ప్రజలకు మంచి సేవలు అందిస్తాయి" అని ఆయన ఆకాంక్షించారు. స్కైలాబ్ నాయక్ హాజరుల స్కైలాబ్ నాయక్ కూడా ఈ ప్రారంభోత్సవాలలో పాల్గొని, కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది.నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నెక్కొండ ఆంజనేయ స్వామి నూతన చైర్మన్ గా బెజ్జంకి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఆంజనేయ స్వామి గుడి కమిటీ సభ్యులు కొలక నూరి యాగలక్ష్మి.ఆలయ అర్చకులు ఎక్స్ ఆఫీషియో సభ్యులు బూరుగుపల్లి భవి శాస్త్రి లను నియమించారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నూతన పాలక వర్గానికి సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి.యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,కుసుమ చెన్నకేశవులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్,మెట్టు నర్సింహా రెడ్డి ఈదునూరి సాయికృష్ణ, (ఎ జీ పి )బండి శివకుమార్ నరసింహ స్వామీ,చల్లా పాపి రెడ్డి,గంధం రాజు, ఈదునూరి ప్రభాకర్ రావు,సుబ్బరెడ్డి,భానుప్రకాష్, ఈదునూరి దిలీప్,మహ్మద్ అఫ్జల్,అమీద్, ఎస్.కె రఫీ,తాల్లపెల్లి చెన్నకేశవులు, మండల మండలం కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ రామాలయం నూతన కమిటీ చైర్మన్ గా కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి

**-రామాలయ గుడి నూతన కమిటీప్రమాణ స్వీకారం.**





**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
నెక్కొండ రామాలయ నూతన చైర్మన్ గా కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి పాలక వర్గం సభ్యులు,ఆలయ అర్చకులు ఏక్స్ ఆఫీషియో సభ్యులు బి వి న్ శాస్త్రి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పెండ్యాల హరిప్రసాద్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,కుసుమ చెన్నకేశవులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్,మెట్టు నర్సింహా రెడ్డి ఈదునూరి సాయికృష్ణ, నరసింహ స్వామీ స్వామీ,సుబ్బరెడ్డి,భానుప్రకాష్ఈదునూరి దిలీప్,మహ్మద్ అఫ్జల్,అమీద్,మండల మండలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-జాజుల లింగం గౌడ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
కనీస వేతనం 18 వేలు ఇవ్వాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్ అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వేంటనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు నెలకు వేతనం 18 వేలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంలో వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని కనీస వేతనం 18వేలు ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్గాలకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించిందని అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతున్న వాటి గురించి మాట్లాడక పోవడం బాధాకరమని లింగం గౌడ్ అన్నారు వాటిని వెంటనే అమలు చేయాలన్నారు.ఇచ్చే అరకొర వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్న అంగన్వాడీలు నిత్యం విధి నిర్వహణలో ఉంటూ అనారోగ్య పాలవుతున్నారని చెప్పారు.అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు.అంగన్వాడి కేంద్రాలలో అన్ని సౌకర్యాలు, మౌళిక వసతులు కల్పించాలని జాజుల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు.

# రైతు ఉద్యమానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-ఏఐకెఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్**



**తరంగాలు /సంగెం**
ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు.ఈరోజు సంయుక్తా కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా సంగెం మండల కేంద్రంలోని కుంటపల్లి గ్రామంలో ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో లఖింపూర్ కేరి రైతు అమరులకు నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ పాల్గొని మాట్లాడుతూ 2021 వ సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో లకింపూర్ కేర్ లో రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై కారుతో తొక్కించి కాల్పులు జరిపి ఏడుగురు రైతులు ఒక జర్నలిస్టు మృతికి కారణమైన, నాటి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడిని కఠినంగా శిక్షించాలని, ఆ ఘటనలో చనిపోయిన వారికి అలాగే ఢిల్లీ రైతాంగ పోరాటంలో చనిపోయిన 750 మంది రైతు అమరవీరులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని అన్నారు, ఆ రైతు అమరవీరుల పోరాటం సాక్షిగా తక్షణమే ఆనాడు రైతు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, విద్యుత్ శక్తి సవరణ బిల్లును ఉపసంహరించాలని, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని చట్టబద్ధత కల్పించాలని స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని తదితర అనేక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ఆనాడు ఇచ్చినటువంటి హామీలు నేటి వరకు అమలు చేయలేదని, తక్షణమే పై డిమాండ్లను అమలు చేయాలని అన్నారు. అట్లాగే రైతు ఉద్యమంలో అశు వులు బాసినటువంటి అమరవీరులందరికీ ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గోనె రామచందర్ మండల నాయకులు జక్కా అశోక్ రౌతు శ్రీనివాస్ ఎనబోతుల సాంబయ్య ఎర్ర రాజు పైడయ్య శివకుమార్ రాగిరి రవి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ సర్వే పక్కాగా నిర్వహించాలి





**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా..**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
ప్రభుత్వం జారీ చేయనున్న డిజిటల్ కార్డు సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు.శుక్రవారం జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని 12వ వార్డ్ డాక్టర్స్ కాలనీ లో క్షేత్ర స్థాయిలో సర్వే తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించి అధికారులకు తగిన సలహాలు,సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేర్లు,జండర్, పుట్టిన తేది,వయస్సు, కుటుంబముతో వున్న సంబంధం,ఆధార్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా నమోదు చేయాలన్నారు.సర్వే చేయడానికి ప్రత్యేకంగా నియమించిన బృందాలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు.జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని 12వ వార్డులో నాలుగు టీంలు సర్వే నిర్వహిస్తున్నట్లు,ఈ పైలెట్ వార్డులో 280 కుటుంబాలు ఉన్నాయని,అందులో 120 కుటుంబాలకు సర్వే పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ కృష్ణారెడ్డి,ఆర్ ఓ యూసుఫ్, షాజది బేగం,ఆర్ ఐ లు, బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడిట్ అబ్జర్వేషన్లకు సరైన ఆధారాలు అందజేయాలి

**-ఆడిట్ లో లోపాలు రిపీట్ అయితే చర్యలు తప్పవు**
**-వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కౌసల్యా దేవి**





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
గ్రామ,మండల సమైక్యల లావాదేవీల నిర్వహణలో ఆడిటర్లు గుర్తించిన లోపాలకు సరియైన ఆధారాలు ఉండాలని, లోపాలు రిపీట్ అయినట్లయితే సంబంధిత బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి డిఆర్డిఓ కౌసల్యదేవి సూచించారు.శుక్రవారం డిఆర్డిఏ సమావేశ మందిరంలో సెర్ప్ ఏపీఎంలు,సీసీలు వివో,ఎమ్మెస్ ల అంతర్గత ఆడిట్లో వచ్చినా అబ్జర్వేషన్స్ పైన శిక్షణ,సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ ముఖ్య అతిథిగా పాల్గొని ఆడిట్ అధికారులు గుర్తించిన అబ్జర్వేషన్ కు సరియైన ఆధారాలను సమర్పించాలని సూచనలు చేశారు.అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాలతో పాటు సెర్ప్ అన్ని విభాగాలలో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి,డిపిఎం ఐబి, ఫైనాన్స్,బ్యాంకు లింకేజీ, నాన్ ఫామ్, ఫామ్ డిపిఎంలు దయాకర్, పరమాత్మ భవాని సరిత అనిత సిబిఓ ఆడిటర్ లు జిల్లాలోని అన్ని మండలాల ఏపీఎంలు,సీసీలు సురేష్, శ్రీనివాస్,సుధాకర్ వేణు,గుండేటి కుమార్, గోలి కొమరయ్య, శోభ,పద్మ, కవిత, సుజాత, శారద,శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల నాయకులను ఓర్వ లేని ప్రతిపక్ష నాయకులు

**-మండల నాయకులపై తప్పుడు కథనాలు రాయించడం సరికాదు ..**
**-నడికుడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్..**



తరంగాలు/నడికూడ
నడికుడ కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు పరిష్కరించడాన్ని ఓర్వ లేని ప్రతిపక్ష నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తూ పలు పత్రికలలో తప్పుడు కథనాలు రాయిస్తూ పబ్బం గడుపుతున్నారని ఖబర్దార్ ప్రతిపక్ష నాయకులారా కాంగ్రెస్ మండల పార్టీ నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేసి ఇబ్బందులకు గురి చేస్తే చట్టం తన పని తాను చేసుకుంటుందని నడికూడ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ మండల పార్టీ నాయకులు నడికూడ మండల కేంద్రంలో గాని మరియు 14 గ్రామాలలో గాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలాంటి పెత్తనాలు చేస్తూ ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని పాల్పడినట్టుగా ఎవరైనా రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకోవడానికి మండల పార్టీ నాయకులు సిద్ధమని ప్రజలకు చేరువగా ఉండే దాన్ని ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు బురదజల్లే రాజకీయాలు చేస్తూ తప్పుడు కథనాలు రాయిస్తూ కాంగ్రెస్ మండల నాయకుల మనోభావాలపై దిబ్బతీస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరైనా తప్పు చేసినచో రుజువు చేస్తే దేనికైనా సిద్ధమేనని అన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే తాట తీస్తామని హెచ్చరించారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి

**-ధాన్యం కొనుగోలు సెంటర్ల పరిశీలనలో భాగంగా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా...**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :** కుటుంబ సర్వే చేయడం కోసం ఇంటింటికి వస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా కోరారు.శుక్రవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను జిల్లా కలెక్టర్ సత్య శారదా తనిఖీ చేశారు. డిజిటల్ కుటుంబ సర్వేను ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించి, నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏ ఒక్క రైతు కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలంలోని వ్యవసాయ వరి పంటను పరిశీలించారు. ప్రస్తుతం వరి పంట ఏ దశ లో ఉంది.ఎప్పటిలోగా వరి కోతకు రావచ్చు అనే విషయంపై వ్యవసాయ రైతును ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుత పరిస్థితిని బట్టి వరి పొలాలు ఏప్పటివరకు కోతకు రావచ్చు అనే విషయం పై ఏ.ఇ.ఓ మౌనిక ను అడిగి తెలుసుకున్నారు.ముందస్తు చర్యలు నిమిత్తం





కొనుగోలు కేంద్రాల ఏర్పాటు లో ప్రభుత్వ నిబంధనల మేరకు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారినికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు,ఉన్నారు.

# బీసీ లిటరరీ ఫెస్టివల్ ను జయప్రదం చేయండి

**-వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ ప్రజా సంఘాలు**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** 8న వరంగల్లో జరిగే బీసీ లిటరరీ ఫెస్టివల్ ని జయప్రదం చేయాలని వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి.రెండు ఏండ్లకు ఒకసారి జరిగే ఈ బీసీ ఫెస్టివల్ కు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఓసీ అన్ని వర్గాల ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని బీసీ లిటరరీ ఫెస్ట్ కన్వీనర్ డా.చింతం ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఓబీసీ జాక్ అధ్యక్షులు సాయిని నరేందర్ మాట్లాడుతూ ఇది బీసీల సమయం అని బీసీల కోసం అందరం మాట్లాడాల్సిన సందర్భమిది అని ఆయన అన్నారు. ఇంతకాలం అందరి కోసం బీసీలు మాట్లాడారు ఇప్పుడు అందరూ బీసీల కోసం మాట్లాడాలి అని అందుకోసం బీసీ లిటరరీ ఫెస్టివల్ ఒక వేదిక కాబోతుందని తెలంగాణ పూలే యువజన సంఘాల జాక్ అధ్యక్షుడు తాడిశెట్టి క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ అమర్,దాసరి కిరణ్,ఆలిండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్,ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు కెడేల ప్రసాద్,కేయూ విద్యార్థి నాయకులు గొల్లపల్లి వీరస్వామి,పూలే యువజన నాయకులు నలుబాల రవికుమార్,అనిశెట్టి సాయి తేజ,మామిడి రాకేష్,సినీ డైరెక్టర్ రైటర్ రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి అధ్యాపకురాలు శ్రీలేఖ కు డాక్టరేట్ ప్రదానం.



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ అధ్యాపకురాలు తోటకురి శ్రీలేఖ (సోల్తి) కు డాక్టరేట్ ప్రదానం. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామానికి చెందిన తోటకురి. శ్రీలేఖ(సోల్తి) తన భర్త సోల్తి. కిరణ్ గౌడ్ కాకతీయ యూనివర్సిటీ లో ఫిసికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పార్ట్ టైం అధ్యపకుడిగా పని చేస్తున్న కిరణ్ గౌడ్,తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల ప్రోత్సహంతో అన్నామలై యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో గైడ్ డాక్టర్.ఎస్.విజయ్ భాను అసోసియేట్ ప్రొఫెసర్,కో గైడ్ డాక్టర్.పొలాల.నిరంజన్ రెడ్డి ప్రొఫెసర్ డీన్ ఆఫ్ సిఎస్సి కిట్స్ ల పర్యవేక్షణలో రియక్టీవ్ బ్లాక్ చైన్ మోడల్ అండ్ క్రిప్టోగ్రఫిక్ టెక్నిక్స్ టు సెక్యూర్ ద క్లౌడ్ స్టోరోజ్ సిస్టం అనే అంశంపై పీహెచ్డీ పూర్తి చేసి పరిశోధన గ్రంధం సమర్పించగా శ్రీలేఖ కు అన్నామలై యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ను ప్రధానం చేశారు డాక్టర్ శ్రీలేఖ ప్రస్తుతం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తిస్తున్నారు డాక్టర్ శ్రీలేఖ కు డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు వాగ్దేవి యాజమాన్యం తోటి అధ్యాపకులు రీసెర్చ్ స్కాలర్స్ గ్రామస్థులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** నర్సంపేట శాసనసభ్యులు. దొంతి మాధవరెడ్డి. ఆదేశాల అనుసారం నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామంలో నాద్దునూరి నర్సయ్య. 14000,తోగారు వెంకన్నగారికి. 10500,కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్ కుమార్. ఉపాధ్యక్షులు గాజుల క్రిష్ణ. నెక్కొండ మండల్ సెల్ అధ్యక్షులు ఇడంపక ప్రకాశం. మాజీ ఉపసర్పంచ్ ఆకుల ఉప్పలయ్య ,బీసీ సెల్ అధ్యక్షులు కోలా నరేష్. రామాలయ గుడి చైర్మన్ గుంటుక కొండల్.,యూత్ అధ్యక్షులు కొమ్ము దయాకర్. వర్కింగ్ ప్రసిడెంట్ ఇడంపక అన్వేష్. సీనియర్ నాయకులు గాజుల వెంకటేశ్వర్లు. చీకటి యాకయ్య. యూత్ నాయకలు తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** రాష్ట్రంలోని మత్స్యకారుల అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం నుండి వంద శాతం సబ్సిడీపై వచ్చిన చేపపిల్లలను వడ్డేపల్లి చెరువులో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రాయితీ చేప పిల్లలను అధికారులు, మత్స్యకారుల సమక్షంలో చెరువులోకి విడుదల చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 700 పైగా చెరువులు ఉండేవని, ఈసారి 811 చెరువులలో ప్రభుత్వం వంద శాతం రాయితీపై చేప పిల్లలను విడుదల చేస్తుందన్నారు. వడ్డేపల్లి సహా హనుమకొండ లోని నాలుగు చెరువులలో నాలుగున్నర లక్షల చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా 50% చేప పిల్లలు ప్రభుత్వం నుండి రాయితీగా వచ్చాయని, మిగతా 50 శాతం అక్టోబర్ నెలలోనే పూర్తిస్థాయిలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. మత్స్యకారులకు ప్రమాద బీమా కింద ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం వర్తింపజేస్తుందన్నారు. చెరువులు, కుంటలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చాలావరకు చెరువులు కబ్జాకు గురైన విషయం అందరికీ తెలుసునని పేర్కొన్నారు. ప్రజలు సహకరిస్తేనే చెరువులు, కుంటలు కబ్జా కాకుండా కాపాడుకోగలుగుతామని అన్నారు. ప్రజలు సహకరిస్తే భవిష్యత్ తరాలకు అందించిన వారమవుతామన్నారు. మత్స్యకార సంఘాలు కూడా చెరువులు, కుంటలు కబ్జా కాకుండా చూడాలన్నారు. చెరువులు, కుంటలు కబ్జా కాకుండా ప్రతి ఒక్క పౌరునిపై బాధ్యత ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, కుంటలను కాపాడేందుకు కృతనిశ్చయంతో ఉందన్నారు. కాకతీయుల కాలం నుండి వరంగల్ లో గొలుసు కట్టు చెరువులకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని పేర్కొన్నారు.మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో వారిపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నుండి చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ కార్యక్రమాన్ని మత్స్యకార కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం వివిధ పథకాలను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అదనపు సంచాలకులు శంకర్ రాథోడ్,జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ మల్లేశం, జిల్లా మత్స్య అధికారి నాగమణి, మత్స్య సహకార సంఘం ప్రతినిధులు,స్థానిక మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను పుట్టనిద్దాం, పెరగనిద్దాం,చదవనిద్దాం,ఎదగనిద్దాం

**-ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మాడరాజు రమాదేవి**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** ఐద్వా హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామ్ నగర్ లోని, సుందరయ్య భవన్ రోడ్ లో బతుకమ్మ సంబురాలు జరిగాయి.ఆడపిల్లలను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అని ప్లకార్డులు చేబూని నినాదాలు చేస్తూ, బతుకమ్మ పాటలతో ఈ బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. ఈ బతుకమ్మ సంబురాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మాడరాజు రమాదేవి మాట్లాడుతూ...ఆడపిల్ల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ ఈ సృష్టికి మూలమైన మహిళను అగ్ర భాగాన నిలిపే పండుగ ప్రకృతిని పూజించే గొప్ప పండుగ సామాజిక అనుబంధాల సమాహారమే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి ప్రపంచానికి చాటి చెప్పిన పండుగ బతుకమ్మ అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అన్నం పెట్టే మట్టిని గౌరవిస్తూ పూలను పూజిస్తూ మహిళలంతా కలిసి ఆడటం ఒక బతుకమ్మలోనే మనకు అవుపిస్తుంది. ఆడపిల్లను బతుకమ్మని కోరుకునే పండుగ అందుకే దీన్ని మహిళల పండుగ అంటారు పండుగంటే ఉత్సాహం పండుగంటే ఒక చైతన్యం అందున బతుకమ్మ అంటే ఆడపిల్లల సంబరం అయితే బంధాల్ని ఆధునికతో కొట్టుకుపోతున్న ఈ సమాజంలో బతుకమ్మ వచ్చిందంటే ఆడపడుచులకు చీరలు పంచిపెట్టి చేతులు దులుపుకోవడంలో ప్రభుత్వాలు తల మునుకలవుతున్నాయి,మహిళలను ఓటు బ్యాంకుగా మార్చుకునేందుకు పండుగలను సైతం ఓ ఎరగా వాడుకుంటున్నాయి ఈ స్థితికి మూలమైన అమ్మాయిని కాపాడుకోవడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నాయి బతుకమ్మ ఏంటమ్మా ఉయ్యాలంటూ దశాబ్దాలుగా పాడుకుంటున్న ఆ ప్రశ్నకు సమాధానం నేటికీ దొరకడం లేదు అంతేకాకుండా బతుకుతున్నాం ఈ యాంత్రికరణ సమాజంలో ఆమె వేదన బాధ దుఃఖం సుఖం సంతోషం పంచుకునే వారే కరువయ్యారు ఆ లోటును కాస్తవిక తను చూపించేది పండగ ఆడపిల్లల్ని పుట్టనిద్దాం బ్రతకనిద్దాం చదవనిద్దాం అమ్మాయిల సమానత్వాన్ని కోరుతూ దశాబ్దాలుగా జరుపుకుంటున్నాము ఏడాది పండుగ ప్రాధాన్యత పెరుగుతూనే ఉంది కానీ పండుగలు వస్తున్నాయి పోతున్నాయి సమానత్వం మాత్రం కనుచూపుమేరా అర్పించడం లేదు ఆడపిల్ల మనుగడ ప్రశ్నగానే మిగిలిపోయింది ఇది అత్యంత విషాదం దేశం గుండెఝల్లుమనిపించిన కలకత్తా డాక్టర్ మౌనిక ఘటననే దీనికి నిదర్శనం గుజరాత్ మరణ హోమంలో తన వారిని పోగొట్టుకున్న సామూహిక లైంగిక దాడి గురైన బిల్ కిస్ భాను మరో సజీవ సాక్ష్యం తనకు జరిగిన అన్యాయానికి కుంగిపోకుండా పోరాటం చేసిన నిందితులను జైలు పంపిన సాహస వనిత బిల్ బాన్ అని వారన్నారు మహిళా రక్షణ ప్రభుత్వాల ప్రధాన బాధ్యత ఉండాలని పాఠశాల విద్య నుండే మహిళ సామానుత్వంపై విద్యార్థులు అవగాహన కల్పించాలని అమ్మాయి కూడా తన తోడు మనిషి అనే స్పృహ అబ్బాయిల్లో కల్పించాలి అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా నడిచినప్పుడు ఏ దేశానికి నిజమైన స్వతంత్రం అన్న గాంధీజీ మాటలను నిజం చేసే విధంగా బతుకమ్మ పండుగ సాక్షిగా నిజమైన మహిళా రక్షణ కల్పించే నప్పుడే నిజమైన బతుకమ్మ సంబరాలుగా గుర్తించబడతాయని ఆమె కోరారు.ఈ బతుకమ్మ సంబురాల కార్యక్రమంలో సుచరిత,మాలతి, మాధవి, రేణుక,ఎల్లమ్మ, లక్ష్మి, కల్పన,కావ్య,స్వప్న,రజిత, విజయ,రాజేశ్వరి తదితరులు పాల్గొనడం జరిగింది.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రభుత్వ విధానం ప్రకటించాలి

**-మీడియా అకాడమి ఛైర్మన్ వ్యవహారం పై అభ్యంతరం**
**-ఇళ్ళ స్థలాలకు దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను మభ్య పెట్టొద్దు**
**-టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టులను మభ్యపెట్టి పక్కదారి పట్టించేందుకు ఆ యూనియన్ చేస్తున్న చర్యలను ఫెడరేషన్ నాయకులు వ్యతిరేకించారు. యూనియన్ చేస్తున్న అనధికారిక కార్యకలాపాలకు మీడియా అకాడమి ఛైర్మన్ మద్దతు ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. శుక్రవారం సూరారం లోని అంబేద్కర్ భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడ సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,కార్యదర్శులు ఎస్ కె సలీమా,తన్నీరు శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయోమానికి గురి చేస్తున్నారని, యూనియన్ పేరుతో దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన,చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వార ప్రక్రియ చేపట్టాలని,లేదంటే అధికారులు,జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు, ఎసీనియర్ పాత్రికేయులతో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా అకాడమి చేయాల్సిన బాధ్యతలను పక్కన పెట్టి అన్ని పనులు తానే చేస్తామనడం,అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు ఛైర్మన్ కు అప్పగించడం సరైంది కాదని అన్నారు. ఎజర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ,మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులే ఈ ప్రభుత్వంలో జరగకూడదని, అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు,హైదరాబాద్ లో ఇప్పటికే ఉన్న జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలను పరిగణలోకి తీసుకోవాలని,సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న హడావిడి,తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళ చెందవద్దని ఆయన కోరారు. గత తొమ్మిదిన్నరేండ్లు టీఆర్ఎస్, బీఆర్ ఎస్ చేసిన మోసాన్ని చవి చూసిన జర్నలిస్టులు ఇక ఎవరు మోసం చేసినా భరించే పరిస్థితిలో లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనె జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కార్యదర్శి పి. శంకర్,సీనియర్ జర్నలిస్టులు జగదీశ్వర్, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు పంపిణీ

**-పాల్గొన్న మంత్రి సీతక్క,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు,**
**-ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**తరంగాలు /భూపాలపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్సకారుల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా చేప పిల్లల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని ఉద్దేశంతో చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ మంత్రివర్యులు దనసరి సీతక్క అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన 100% పై రాయితీతో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కలిసి లాంచనంగా ప్రారంభించి గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని గణపసముద్రం రిజర్వాయర్లో 14.19 లక్షల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాల్లో వెలుగులు నింపడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చేప పిల్లల పంపిణీ తో మత్స్యకార కుటుంబాలు ఆర్థిక సుస్థిరత కలిగించడమే కాదు వారి జీవితాల్లో శిరలు కురిపించాలని ఆశిస్తున్నామని వారు అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ...నియోజకవర్గంలో మత్స్యకార సహకార సంఘాల అన్ని సొసైటీలుకు చెరువులకు కుంటలకు ప్రభుత్వం ద్వారా వచ్చే చేప పిల్లలను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఏటా అక్టోబర్ మాసంలో చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందని గతంలో చెరువులలో పంపిణీ చేసిన దానికంటే మిన్నగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పంపిణీ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతుందని హైదరాబాదు లాంటి మహానగరంలో ఇప్పటికే అక్రమిత చెరువులు కుంటల పై హైడ్రా ద్వారా చెరువుల పరిరక్షణ జరుగుతుందన్న విషయం గుర్తు చేశారు. చెరువులు అనగానే కాకతీయుల నాటి ఆనవాళ్లకు ప్రతీక అని ప్రజలందరూ సహకరిస్తే చెరువులు కుంటలు తిరిగి పునర్ వైభవం వస్తుందని కోరారు. చేప పిల్లల పెంపకానికి ఉత్సాహవంతులకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. మచ్చ కార సొసైటీ సభ్యులు కూడా చెరువుల పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గణపసముద్రం మత్స్యశాఖ సొసైటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# పిడుగు పడి చనిపోయిన కౌలు రైతుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-10 లక్షల రూపాయల ఎక్సగ్రేషియా, ఒక్కొక్క కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.**
**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఆత్మకూరు మండలం చౌల్లపెల్లి గ్రామంలో ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి ఇద్దరు మహిళ రైతులు చేను దగ్గర నుండి ఇంటికి వస్తున్న సమయంలో మరణించారు. ఇటికాల నిర్మల భర్త రాజేందర్ ముగ్గురు కూతుర్లు,సోలంకి రామ భర్త మహేందర్ ఇద్దరు కుమారులు,వీరిద్దరూ చేను వద్ద నుండి ఇంటికి వస్తున్న సమయంలో పెద్ద ఎత్తున ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో పిడుగు పడి మరణం చెందడం జరిగింది. వీరి మరణం వీరి కుటుంబాలకి తీరని లోటును మిగిల్చింది. వెంటనే ప్రభుత్వం 10 లక్షల రూపాయల నగదు చెల్లిస్తూ మీరు కుటుంబంలో ఒక్కొక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అద్యక్షులు వరికెల కిషన్ రావు, ఆరే యువసేన వరంగల్ జిల్లా అధ్యక్షులు కుసుంబ రఘుపతి తదితరులు అంతక్రియలో పాల్గొని ఈ కుటుంబాలను ఓదార్చడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించకపోవడం ఇలాంటి సంఘటనలు జరిగిన సందర్భంలో రైతు బీమా అందకపోవడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం రైతు కుటుంబాన్ని యూనిట్ల వారిగా తీసుకొని రైతు బిమాను వర్తించే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధర్ సాని రాజ్ కుమార్,సోలంకి రవి, మోరే రాజు,మోరే రాజేశ్వరరావు,మరిగిద్ద రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారికి 2వ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించిన గండ్ర దంపతులు



**తరంగాలు /భూపలపల్లి ప్రతినిధి**

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా జయశంకర్ జిల్లా గణపురం మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గామాత దేవి అమ్మవారికి రెండవ రోజు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలు పై చర్యలు తీసుకోవాలని ఎ ఐ ఎఫ్ డి ఎస్ డిమాండ్.

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**




నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని. ఎ ఐ ఎఫ్ డి హెచ్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించగా సెలవు దినాలలో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో ఎలాంటి క్లాసులు నిర్వహించేదని స్పష్టమైన ఆదేశాలు సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తే దానికి భిన్నంగా వరంగల్ జిల్లాలోని నర్సంపేట ప్రాంతంలో నెలకొంది ప్రభుత్వ ఆదేశాలను త్రుంగ తొక్కి యధావిధిగా ప్రైవేట్ పాఠశాలలు స్పెషల్ పేర్లతో క్లాసులు నిర్వహిస్తున్నారని సంబంధిత విద్యాశాఖ అధికారికి మరియు మండల విద్యాశాఖ అధికారికి సమాచారం చేరవేసిన కనీసం స్పందించని విద్యాశాఖ అధికారులు ఇది కాదా ప్రైవేట్ పాఠశాలకు తొత్తుగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారుల తీరు ఇట్టి విషయంపై సంబంధిత జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు..

## సాయి కృష్ణ పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-**

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈదునూరి సాయి కృష్ణ. పుట్టినరోజు వేడుకలను నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి సాయి కృష్ణకు కేకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్. పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్. నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ రామాలయ అభయ ఆంజనేయ స్వామి గుడి చైర్మన్లు కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి. బెజ్జంకి వెంకటేశ్వర్లు. కొల్లి వెంకట సుబ్బారెడ్డి. గుంటుపల్లి ప్రభాకర్ రావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్. గంధం రాజు. పోలిశెట్టి భాను. ఎండి అఫ్జల్. ఈదునూరి ప్రభాకర్. గడ్డం ఆనందం. తాళ్లపల్లి చెన్నకేశవులు. తాళ్లపల్లి భాస్కర్. మోటో కృష్ణ రాజు. వడ్డూరి సారయ్య. కక్కర్ల ధర్మయ్య. వడ్డే సూర్యనారాయణ. కొలకనూరి శంకర్. కందిక వెంకటయ్య. కందిక వీరస్వామి. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారులి...

## మొదటి వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి..

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**



ఈరోజు రెడ్లవాడ గ్రామంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కీర్తి శేషులు దూదిమెట్ల మల్లిక్ యాదవ్. మొదటి వర్ధంతి వేడుక కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ అన్న పూలమాలవేసి నివాళులు అర్పించారు పండ్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్. నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివ. నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి. నెక్కొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్. రెడ్లవాడ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి గ్రామపంచాయతీ గొట్లకొండ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డ్ నెంబర్లు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది..

## ప్రజల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ పై విమర్శలు మానుకోవాలి.

-శాతరాశి సనత్ కుమార్.



తరంగాలు/ పరకాల
గత రెండు రోజులుగా తెలంగాణ మంత్రి కొండ సురేఖ తోటి మహిళలను అని కుడా చూడకుండా చేస్తున్న విమర్శలు చాలా బాధాకారమని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మహిళగా, మహిళా మంత్రిగా మాట్లాడిన మాటలను మహిళా లోకం ఖండిస్తోందని ఎద్దేవ చేశారు. ప్రజల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ పై కెసిఆర్, కేటీఆర్ ల పై విమర్శలు మానుకొని ప్రజాపాలన చేపట్టాలని అన్నారు. నీకు రాజకీయ బిక్ష పెట్టి ఎమ్మెల్యేను చేసిందే కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. మహిళా మంత్రిగా మహిళలకు బతుకమ్మ కానుకలు అందించేందుకు కృషి చేయాలి తప్ప మహిళలను అవహేళన చేయడం సబబు కాదని అన్నారు. ఇంకా ఎప్పుడైనా మహిళల పట్ల ఇలా మాట్లాడితే మహిళల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## మాదిగ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడిగా మడికొండ పవన్ ఎపిక



తరంగాలు పరకాల:
మాదిగ జర్నలిస్ట్ ఫోరం పరకాల మండల అధ్యక్షుడిగా మడికొండ పవన్ కుమార్ ని నియమించిన స్టేట్ కమిటీ మెంబర్ పెండ్యాల సుమన్ ఈరోజు పరకాల మండల కేంద్రంలోని అమరధామం యందు మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ముఖ్య నాయకుల కమిటీ జిల్లా కార్యదర్శి కోడెపాక భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి మాదిగ జర్నలిస్టు ఫోరం స్టేట్ కమిటీ మెంబర్ పెండ్యాల సుమన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఏ పార్టీకి అనుబంధం కాదని స్వాతంత్ర్య ప్రాతిపత్తి కలిగిన సంఘమని ఇది మాదిగ మాదిగ ఉపకులాల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతుందని అన్నారు అలాగే జర్నలిస్టులందరికీ జర్నలిస్ట్ బందు పేరుతో 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఈ సంఘం డిమాండ్ చేస్తుంది. అలాగే అర్హులైన మాదిగ మాదిగ ఉపకులాల జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తుంది. అలాగే చిన్న పెద్ద పత్రికల తేడా లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచిస్తుంది.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి..



తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-
నెక్కొండ మండల కేంద్రంలో అభయ ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వాహకుల ఆహ్వానం మేరకు దుర్గామాతను సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్ రామాలయ, అభయాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్లు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి బెజ్జంకి వెంకటేశ్వర్లు మండల పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి ఈదునూరి సాయికృష్ణ మెరుగు విజయ్ గుంటుపల్లి ప్రభాకర్ రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి బొమ్మెర బోయినరమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ ఓ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ గందం రాజు ఈదునూరి ప్రభాకర్ దేవన బోయిన వీరస్వామి కొత్త కొండ గణేష్ ముద్రబోయిన శ్రీకాంత్ షేక్ పాషా బెజ్జంకి శ్రీనివాస్ రేగుల ఐలయ్య తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# మత్స్యకారుల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

-సహకార సంఘాలు ఏర్పాటులో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక భూమిక...
-భీమా పథకం ద్వారా సహకార సంఘాల సభ్యులకు 5లక్షల ప్రమాద భీమా..
-2024-25 సం.జిల్లాలో 2.31కోట్ల చేప పిల్లల పంపిణికి సిద్ధం



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులఅభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా చేపపిల్లల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలానే ఉద్దేశ్యంతో చేప పిల్లలను ఉచితంగా పంపిణి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాజిపేట ఫాతిమానగర్ వడ్డేపల్లి పెద్ద చెరువులో జిల్లా మత్స్యకారులశాఖ అధికారులతో కలిసి చేప పిల్లలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 2024-25 సంవత్సరము గాను 13.19లక్షల చేప పిల్లలను 100% సబ్సిడీ పై సరఫరా చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 5 మత్స్యకార సహకార సంఘాల సొసైటీలు ఉన్నాయని, వడ్డేపల్లి పరిధిలోని 4 చెరువులలో 4.38లక్షల చేప పిల్లలను పంపిణి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతియేట అక్టోబర్ మాసంలో చేపపిల్లను పంపిణి చేయడం జరుగుతుందని గతంలో మహానగరంలో సుమారు 700 ల చెరువులలో పంపిణి చేసే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 811 చెరువులలో పంపిణికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, హైదరాబాద్ లాంటి మహానగరంలో ఇప్పటికే ఆక్రమిత చెరువులు,కుంటల పై హైడ్రా ద్వారా చెరువుల పరిరక్షణ జరుగుతున్న విషయం గుర్తు చేశారు. రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ లో కూడా రెవిన్యూ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులకు కచ్చితమైనా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. చెరువులు అనగానే కాకతీయుల నాటి ఆనవాళ్లకు ప్రతీక అని ప్రజలందరు సహకరిస్తా చెరువులు,కుంటలు తిరిగి పునర్ వైభవం వస్తుందని కోరారు. చేప పిల్లల పెంపకానికి ఉత్సహవంతులకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. మత్స్యకార సొసైటీ సభ్యులు కూడ చెరువుల పరిరక్షణలో తమ వంతు భాధ్యత నిర్వార్తించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గజపాక రమేష్, సుధాకర్,పున్నం చందర్,మాజీ కార్పొరేటర్ లు చుంచు అశోక్,నాగరాజు,మత్స్యశాఖ సహకార సంఘాల నాయకులు నర్సింగ్,కోటేశ్వర్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగరిక రమాకాంత్,లక్ష్మణ్,రమేష్, మహేందర్ రెడ్డి,హనుమకొండ జిల్లా కంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ చైర్మన్ దారబోయిన ప్రణయ్ దీప్,వైస్ చైర్మన్ సిరబోయిన్ సతీష్,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కూర వెంకట్,60 వ డివిజన్ కాంటెస్టడ్ కార్పో రేటర్ మండల సమ్మయ్య,అడిషన్ కలెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి,అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శంకర్ రాథోడ్,జిల్లా మత్స్యశాఖ సంక్షేమ అధికారి నాగమణి,జిల్లా మత్స్యశాఖ సంఘాల ప్రమోటర్ బుస్స మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది...








-దసరా లోపు అర్హులైన ప్రతీ కుటుంబానికి హెల్త్ కార్డ్స్, రేషన్ కార్డులు....
-అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక....
-సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి....

తరంగాలు ప్రతినిధి /ఘనపూర్:
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,దసరా లోపు అర్హులైన ప్రతీ కుటుంబానికి హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు,పెన్షన్ లు అందించనున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనపూర్, చిల్పూర్, జఫర్గడ్, లింగాల ఘనపూర్ మండలాలకు చెందిన 71మంది లబ్ధిదారులకు 19లక్షల 54వేల 500రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దసరా లోపు అర్హులైన ప్రతీ కుటుంబానికి హెల్త్ కార్డులు,రేషన్ కార్డులు,పెన్షన్ లు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలోనే ఒక్క స్టేషన్ ఘన పూర్ నియోజకవర్గంలోనే కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ ల ద్వారా దాదాపు 1000మంది లబ్ధిదారులకు 10కోట్ల రూపాయల ఆర్థిక సహాయన్ని అందజేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబందించిన మార్గదర్శకాలు జీవో రూపంలో ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3,500 నుండి 5వేలకు పెంచిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో కమిటీ లను ఏర్పాటు చేసి కమిటీల ద్వారానే నిజమైన లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని అన్నారు. కాంట్రాక్టర్లు లేకుండా నేరుగా లబ్ధిదారులకు 3విడతలలో 5లక్షల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. మూసి నది ప్రక్షాళన పై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నాయని అన్నారు. నిజమైన పేదలు స్వచ్ఛందంగా వెళ్తుంటే వారికీ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లేకపోతే ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టిస్తామని ప్రకటించిందని అన్నారు. కాని కొన్ని పార్టీలు వెళ్లే వారిని అడ్డుకొని రాజకీయలు చేస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని అన్నారు. కొన్ని రాజకీయం పార్టీలు ఎలాంటి ఎజెండా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పు పట్టడడమే పనిగా పెట్టుకున్నాయని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒక సంవత్సరంలో 42 లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణమఫీ జరిగిన దాఖలాలు లెవని అన్నారు. బీజేపీ నాయకులు సిగ్గులేకుండా ధర్నాలు చేస్తున్నారని బీజేపీకి రైతులపై నిజంగా ప్రేమ ఉంటే దేశవ్యాప్తంగా రైతు రుణ మాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతీ ఒక్కరి కుటుంబాలాలో సంతోషాలు నింపాలని,శాంతులు నెలకొల్పలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్





తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:
వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం మెత్య తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాదవత్ జ్యోతి-రవి నాయక్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు,వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు. వీరి వెంట వరంగల్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దబ్బెట విజేందర్ చిత్రపటానికినివాళులర్పించిన...

-బిజెపి రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్





తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :
వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామానికి చెందిన దబ్బెట విజేందర్ (పోలీస్ కానిస్టేబుల్ )ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ వారి ఇంటికి వెళ్లి విజేందర్ చిత్రపటానికి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విరి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# డిఎస్సి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పారదర్శకంగా జరగాలి





**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
డిఎస్సి ఉత్తీర్ణత పొంది 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక డైట్ కళాశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయ అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ఎంతమంది అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలిస్తున్నారని, ఏ ఏ అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారని, ఒక్కొక్కరికి ఎంత సమయం పడుతున్నదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఫోన్ ద్వారా సమాచారం అందించి ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. ఈ పరిశీలన ప్రక్రియ అక్టోబర్ 5వ తేదీ లోపు పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 301 పోస్టులకు గాను 903 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను 15 బృందాల ద్వారా ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తున్నామని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరిశీలిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంట డిఈఓ జ్ఞానేశ్వర్, డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని తప్పుడు ప్రచారం

**-మభ్యపెట్టి పక్కదారి పట్టిస్తున్నఒక జర్నలిస్టు యూనియన్**
**-దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయోమానికి గురి చేస్తున్నారు**
**-అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుంది:మామిడి సోమయ్య**
**-టీడబ్ల్యూజేఎఫ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడ సోమయ్య**




**మేడ్చల్ తరంగాలు**
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టులను మభ్యపెట్టి పక్కదారి పట్టించేందుకు ఆ యూనియన్ చేస్తున్న చర్యలను ఫెడరేషన్ నాయకులు వ్యతిరేకించారు. యూనియన్ చేస్తున్న అనధికారిక కార్యకలాపాలకు మీడియా అకాడమి ఛైర్మన్ మద్దతు ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. శుక్రవారం సూరారం లోని అంబేద్కర్ భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడ సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కె సలీమా, తన్నీరు శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయోమానికి గురి చేస్తున్నారని, యూనియన్ పేరుతో దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వార ప్రక్రియ చేపట్టాలని, లేదంటే అధికారులు,జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు,సీనియర్ పాత్రికేయులతో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా అకాడమి చేయాల్సిన బాధ్యతలను పక్కన పెట్టి అన్ని పనులు తానే చేస్తామనడం, అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు ఛైర్మన్ కు అప్పగించడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ,మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులే ఈ ప్రభుత్వంలో జరగకూడదని, అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు,హైదరాబాద్ లో ఇప్పటికే ఉన్న జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలను పరిగణలోకి తీసుకోవాలని, సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న హడావిడి,తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళ చెందవద్దని ఆయన కోరారు. గత తొమ్మిదిన్నరేండ్లు టీఆర్ఎస్,బీఆర్ ఎస్ చేసిన మోసాన్ని చవి చూసిన జర్నలిస్టులు ఇక ఎవరు మోసం చేసినా భరించే పరిస్థితిలో లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్, ప్రధాన కార్యదర్శి పి.శంకర్, కోశాధికారి గోవిందరావు, సంయుక్త కార్యదర్శి శివ కుమార్, దప్పు రామస్వామి, సంజీవ్ కుమార్, కుమార్, నాగరాజు, నామమోహన్, కావాలి మోహన్, వీరేష్ ముదిరాజ్, మంజుల రెడ్డి, బాలరాజ్, దుర్గారావు, సీనియర్ జర్నలిస్టులు జగదీశ్వర్, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# స్వయంకృషి వృద్ధాశ్రమంలో అన్నాధానం

**-యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 348వ రోజు అన్నదాన కార్యక్రమం.**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కు చెందిన కీ.శే ఎలిగేటి శంకరయ్య-పద్మ దంపతుల కుమారుడు ఎలిగేటి రంజిత్ పుట్టినరోజు సందర్భంగా ఎలిగేటి స్రవంతి-రంజిత్ ల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 348వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలిగేటి పద్మ , ఎలిగేటి స్రవంతి - రంజిత్, ఎలిగేటి రుతిక,ఎలిగేటి శేషాంక్ యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన,జ్యోతి,భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్,యాద రవికుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ ,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ భుక్యా చందర్ కు సన్మానం



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట :**
వర్ధన్నపేట నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన భూక్య చందర్ నాయక్ ను వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన శ్రవణ్, రాకేష్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్ఐకి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్థానిక సమస్యలు పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



**శేరిలింగంపల్లి తరంగాలు**
వివేకానంద నగర్ డివిజన్లోని ఏఎస్ రాజు నగర్ కాలనీలో సీవరేజ్ లైన్ బ్లాక్ అయినందున అపార్ట్మెంట్స్ లోపలికి సీవరేజ్ వాటర్ వస్తున్నందుకు కాలనీ అసోసియేషన్ వారు కంప్లైంట్ ఇచ్చినందున హెచ్ఎం డబ్ల్యూ ఎస్,ఎస్ బి జనరల్ మేనేజర్ ప్రభాకర్, మేనేజర్ ప్రియాంక కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. జనరల్ మేనేజర్ కి ఈ సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించి అపార్ట్మెంట్ వాసులకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఎర్రవెల్లి సతీష్ రావు, సెక్రెటరీ పిఎస్ రాజు ,నరసింహ నాయుడు, కిషోర్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రతనిచ్చేది... సీఎం సహాయ నిధి

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దుందిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ కు చెందిన టి.వెంకటేశ్వర్లు, కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లికి చెందిన ఎన్.లక్ష్మీనారాయణ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి టి.వెంకటేశ్వర్లు తండ్రి టీ బాలేశ్వరయ్య (రూ.1,10,000/-), ఎన్.లక్ష్మీనారాయణ తండ్రి ఎన్. వీర రాజు (రూ.2,75,000/-) లకు ఎల్ఓసీ మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు పడాల మనోజ, సీనియర్ నాయకులు శ్రీనివాస్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగంపేట మహిళ సాదికారిక కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష్.**



**మెదక్ జిల్లా తరంగాలు**
కొల్చారం మండలం రంగంపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం మహిళా సాధికారక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నాగమణి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళ శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన నూతన చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నెంబర్ కు కాల్ చేయాలని అవగాహన కల్పించారు. అనంతరం మహిళలతో కలిసి అధికారులు బతుకమ్మ ఆటలు వాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష, మహిళ సాధికారిక త టీం సభ్యులు నాగమణి, కవిత, ఎస్ఎఫ్ఎల్ రమేష్, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు

**కూకట్ పల్లి తరంగాలు**



దేవి నవరాత్రి ఉత్సవాలు నగరంలో గురువారం రోజున అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి బేగంపేట డివిజన్ ప్రకాష్ నగర్ లో విశాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహం వద్ద కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశాల్ ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారులు నృత్యాలు చూపరులను విశేషంగా అలరించాయి. వీరందరినీ రమేష్ అభినందిస్తూ మేమెంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, రమేష్ టోచర్, నర్సింగ్ రావు, అరుణ్, పర్వేజ్, కృష్ణారావు రమాదేవి, రాధా మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.